18వ వసంతంలోకి
నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
అనంతపురం | శ్రీ సత్యసాయి
మంగళవారం | 08 అక్టోబర్ 2024 | పేజీలు 14

### మహాలక్ష్మి రూపంలో
## కొలువైన ఉద్భవలక్ష్మి అమ్మవారు..



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :**
ప్రసిద్ధ పుణ్యక్షేత్రం పెన్నహోబిళం శ్రీ లక్ష్మి నరసింహస్వామి వారి ఆలయం కొండ దిగువన వెలసిన శ్రీ ఉద్భవలక్ష్మి అమ్మవారి ఆలయంలో విజయదశమి దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు కొనసా గుతున్నాయి. ఆశ్వయుజ శుద్ధ పంచమి సోమవారం ఉద్భవలక్ష్మి అమ్మవారు మహాలక్ష్మి రూపంలో భక్తుల కు దర్శన భాగ్యం కల్పించారు. ఆలయ అధికారి సాకే రమేశ్ బాబు ఆదేశాల మేరకు,

మిగతా 2లో

### ప్రతి గ్రామంలో

- ఉపాధి హామీ పథకం కింద రోజు 3 లక్షల మంది కూలీలకు పనులు కల్పించాలి

# ఉపాధి పనులు కల్పించాలి

### జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి



**అనంతపురం మేజర్ న్యూస్:**
ఉపాధి హామీ పథకం కింద రోజు 3 లక్షల మంది కూలీలకు పనులు కల్పించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం సాయంత్రం అనంతపురం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో ఉపాధి హామీ పనులపై డ్వామా పీడీ, ఏపీడీలు, ఏపీవోలు, ఎంపీడీవోలు, మండల ప్రత్యేక అధికారులు, తదితరులతో జూమ్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద జిల్లాలో ఇప్పుడు రోజుకు 1.04 లక్షల మందికి పనులు కల్పించడం జరుగుతోందని, వచ్చే వారంలోగా 3 లక్షల మంది కూలీలకు పనులు కల్పించేలా, కూలీలు పనులకు వచ్చేలా పురోగతి తీసుకురావాలన్నారు. ఉపాధి హామీ కింద సిసి రోడ్లకు సంబంధించి వారంలోగా 3 కిలోమీటర్లు పూర్తి చేయాలని, సిసి డ్రైన్లుకు సంబంధించి 17 కిలోమీటర్ల లక్ష్యం కేటాయించగా, వచ్చే వారానికి 2 కిలోమీటర్ల లక్ష్యం పూర్తి కావాలన్నారు. బీటీ రోడ్లకు సంబంధించి 11.8 కిలోమీటర్ల లక్ష్యం పూర్తి చేయాల్సి ఉందని, వచ్చే వారానికి రెండు కిలోమీటర్లు పూర్తి చేయాలన్నారు. ఫారం పాండ్లకు సంబంధించి వచ్చేవారంలోగా 30 పూర్తి కావాలన్నారు. పశువుల పాకల ఏర్పాటుపై దృష్టి పెట్టాలని, ప్రతివారం 20 పశువుల పాకలను ఏర్పాటు చేయాలన్నారు. రూఫ్ టాఫ్ హార్వెస్టింగ్ స్ట్రక్చర్ లను అన్ని పంచాయతీ కార్యాలయాల వద్ద చేపట్టాలని ఎంపీడీవోలకు సూచించారు. కొండ ప్రాంతంలో కంచిత

మిగతా 03 ▸▸



**ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికకు**

## వచ్చే ఫిర్యాదులను ప్రాధాన్యతగా పరిష్కరించండి

### జిల్లా ఎస్పీ పి.జగదీష్

**జిల్లా పోలీసు కార్యాలయం " ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక" కు 99 పిటీషన్లు**

**ప్రజల సమస్యలను ముఖాముఖిగా విని పిటీషన్లను స్వీకరించిన ఎస్పీ**

**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక) కు వచ్చే ఫిర్యాదులకు ప్రాధాన్యతగా పరిష్కారం చూపాలని జిల్లా ఎస్పీ పి.జగదీష్ ఆదేశించారు. ప్రజల సమస్యలను త్వరితగతిన నాణ్యతగా పరిష్కారం చూపాలనే రాష్ట్ర ప్రభుత్వం సంకల్పం మేరకు జిల్లాలోని అన్ని పోలీసు స్టేషన్లలో ప్రజా ఫిర్యాదుల కార్యక్రమం కార్యక్రమం నిర్వహించారు. జిల్లా పోలీసు కార్యాలయంలో కూడా ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం ద్వారా 99 పిటీషన్లు జిల్లా ఎస్పీ గారు ప్రజల నుండీ

మిగతా 3లో



### మీ ఇంటికి - మీ ఎమ్మెల్యే పేరుతో

## ప్రజల్లోకి ఎమ్మెల్యే దగ్గుపాటి

- కూటమి ప్రభుత్వంలో ఎవరూ చేయని విధంగా వినూత్న కార్యక్రమం
- రోజు ఉదయం 7 గంటలకే ప్రజల ఇళ్ల వద్దకు వెళ్లనున్న ఎమ్మెల్యే
- తొలి రోజు కమలానగర్ లో పర్యటించిన ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్
- పారిశుద్ధ్య నిర్వహణ పై సీరియస్.. వెంటనే చర్యలు చేపట్టాలని ఆదేశం
- త్వరలోనే అండర్ గ్రౌండ్ డ్రైనేజీ తీసుకొస్తామన్న ఎమ్మెల్యే దగ్గుపాటి

**అనంతపురం విద్య మేజర్ న్యూస్**
కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలో ఏ ఎమ్మెల్యే చేయని విధంగా అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే ఒక వినూత్న కార్యక్రమానికి

మిగతా 2లో



### మహాచండి రూపంలో
## సత్య చౌడేశ్వరి దేవి

**అనంతపురం విద్య మేజర్ న్యూస్**
దేవి శరన్నవరాత్రుల్లో భాగంగా మూడవ రోజు శనివారం నరసనాయని కుంట లో వెలసిన సత్య చౌడేశ్వరి దేవి ఐదవ రోజు సోమవారం మహా చండీ అలంకరణలో దర్శన భాగ్యం కల్పించారు. అమ్మవారిని దర్శించుకునేందుకు పెద్ద సంఖ్యలో గ్రామస్తులు భక్తులు తరలివచ్చారు. ప్రత్యేక పూజలు, మహా మంగళహారతి అనంతరం తీర్థ ప్రసాదా లను వితరణ గావించారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## చోద్యం చూస్తున్నారు

- మంత్రి జిల్లాలోనే ఇంతటి దౌర్భాగ్యం
- ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో రోగులకు ఓ విద్యార్థి వైద్యం
- ప్రజల ప్రాణాలు గాలికొదిలేశారు ..
- విచారిస్తామంటూ అధికారుల నిర్లక్ష్య సమాధానం
- ఆసుపత్రిలో వ్యవహారమంతా గందరగోళం..



**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్**
నగరంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో ఆదివారం రాత్రి క్యాజువాలిటీలో వైద్య సేవలు అందించిన నకిలీ డాక్టర్ డయాలసిస్ టెక్నీషియన్ కాదు కనీసం తన కోర్సును కూడా పూర్తి చేయలేదు. ప్రస్తుతం నగరంలోని గఫూర్ కళాశాలలో డయాలసిస్ టెక్నీషియన్ విద్యను అభ్యసిస్తున్న విద్యార్థి. నగర పరిధిలోని సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో ప్రస్తుతం ఇంటర్న్ షిప్ చేస్తున్నాడు. తాను వైద్య విద్యను అభ్యసించకపోయినా కనీసం ఆ అవగాహన లేకపోయినా వైద్యాన్ని నగరంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో యదేచ్ఛగా నిర్వహించాడు. అసలు అతను వైద్యం అందించేందుకు అతనికి ఉన్న అర్హత ఏమిటి ఎందుకు వైద్యం అందిస్తున్నాడు అనే ప్రశ్నించే వారే కరువయ్యారు. ఏకంగా వైద్యుల కంటే త్వరితగతిన వైద్య సేవలను అందించి నకిలీ వైద్యుడి అవతారం ఎత్తాడు. అసలే జిల్లాలో నకిలీ వైద్యుల కొరత లేదన్నట్లు ఇటీవల రాయదుర్గంలో సెక్యూరిటీ సిబ్బంది రోగికి

మిగతా 03 ▸▸



## విద్యార్థులు స్కిల్ డెవలప్‌మెంట్ పై అవగాహన అవసరం : హెచ్ఎం పార్వతి

**శింగనమల,మేజర్ న్యూస్ :** అనంతపురం జిల్లా కేంద్రంలోని గిరిజనల గురుకుల పాఠశాలలో 10వ తరగతి విద్యార్థులకు స్కిల్ డెవలప్ మెంట్ పై అవగాహన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు పాఠశాల హెచ్ఎం కె. పార్వతి తెలియజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ 2024 పిఎం ఇంటర్న్ షిప్ పథకాన్ని ప్రారంభించారని అన్నారు. ఈ కార్యక్రమం ఈనెల 3 నుండి 13 వరకు నిర్వహించి విద్యార్థులకు అవగాహన కల్పించనున్నట్లు తెలియజేశారు. అనంతపురం మండల కేంద్రంలోని గిరిజన గురుకుల పాఠశాల నుండి 8 మంది విద్యార్థులు సంజన,శ్వేత,సరయు,తనుశ్రీ,వైష్ణవి,సాయి, చరిత, జయమ్మ స్కిల్ డెవలప్ మెంట్ వారు నిర్వహిస్తున్న అవగాహన కార్యక్రమంనకు ఎంపికయ్యారని అన్నారు. సమగ్ర శిక్షణ స్కిల్ డెవలప్ మెంట్ వారి ఆధ్వర్యంలో పాఠశాల హెచ్ఎం కె. పార్వతి ,విసి కార్తీక్,వీసి శీను ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. ఉపాధ్యాయురాలు క్రాంతి కుమారి ,రిటైల్ క్యాషియర్ వంటి సబ్జెక్టును విద్యార్థులకు వివరించి తగు సూచనలు అందించారు. రాబోయే 5 సంవత్సరాలలో దేశంలోని స్టాక్ 500 కంపెనీలతో కోటి మంది యువతకు ఇంటర్న్‌షిప్ అవకాశాలు కల్పించడమే ఈ స్కిల్ యొక్క ముఖ్య ఉద్దేశ్యమని తెలియజేశారు. విద్యార్థులకు స్కిల్ డెవలప్ మెంట్ పై అవగాహన ఎంతో అవసరమని హెచ్ఎం కె. పార్వతి తెలియజేశారు.

## అధికారులకు అభినందనలు



**పామిడి, మేజర్ న్యూస్ :** పదవీ బాధ్యతలు స్వీకరించిన ఎంపీడీఓ తేజోష్ణ, ఈఓఆర్డీ రాజేంద్ర కృష్ణ కుమార్ ను తెలుగు తమ్ముళ్లు అభినందించారు. మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సోమవారం వారిని మర్యాద పూర్వకంగా కలిశారు. పూలమాలలు వేసి స్వాగతించారు. మండలాన్ని అభివృద్ధిపథంలో నడిపించాలని కోరారు. ప్రజా ప్రతినిధులు, ప్రజలు సహకారంతో తప్పకుండా మండల అభివృద్ధిని తోడ్పాటునందిస్తామని అధికారులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గుత్తి మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ ప్రభాకర్ చౌదరి, తెలుగు రైతు రాష్ట్ర కార్యదర్శి బొల్లు శ్రీనివా సరెడ్డి, మాజీ ఎంపీటీసీ జింకల సంజీవకుమార్, మాజీ సర్పంచు విజయభాస్కర్ నాయుడు, టీడీపీ నాయకులు నారాయణస్వామి, లక్ష్మన్న, హరి తదితరులు పాల్గొన్నారు.

## మీ ఇంటికి - మీ ఎమ్మెల్యే పేరుతో

▸▸ మొదటి పేజీ తరువాయి

శ్రీకారం చుట్టారు. ప్రజా సమస్యలను నేరుగా తెలుసుకునేందుకు ఆయనే ప్రతి ఇంటి వద్దకి వెళ్లే కార్యక్రమాన్ని ప్రారంభించారు. మీ ఇంటికి – మీ ఎమ్మెల్యే పేరుతో కార్యక్రమాన్ని సోమవారం ప్రారంభించారు. నగరంలోని కమలానగర్ లో ఉదయం 7 గంటల నుంచి పర్యటిస్తూ ప్రజల సమస్యలు తెలుసుకున్నారు. మున్సిపల్ అధికారులతో పాటు వివిధ శాఖల అధికారులు, స్థానిక నాయకులతో కలసి ఆయన పర్యటించారు. ప్రతి ఇంటి వద్దకు వెళ్లి సంక్షేమ పథకాలు అందుతున్నాయా.. సమస్యలు ఏమైనా ఉన్నాయా అంటూ ఆరా తీశారు. ప్రజలు కూడా తమ సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. కొన్ని సమస్యలకు అక్కడికక్కడే పరిష్కరించాలని ఆదేశించారు. పారిశుద్ధ్యం పై ఎక్కువగా ఫిర్యాదులు రాగా దీనిపై ఎమ్మెల్యే తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. మున్సిపల్ సిబ్బంది ఏం చేస్తున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. మరోవైపు డ్రైనేజీ, తాగునీటి వంటి సమస్యలు కూడా ఉన్నాయని కొందరు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజా సమస్యలు నేరుగా తెలుసుకునేందుకు మీ ఇంటికి–మీ ఎమ్మెల్యే కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు చెప్పారు. ఇది నిరంతరం జరిగే కార్యక్రమం అని ఆయన తెలిపారు. తన దృష్టికి వచ్చిన సమస్యలను పరిష్కరించే విధంగా ఆదేశాలిస్తున్నట్లు వివరించారు. నగరంలో డ్రైనేజీ సమస్య ఎక్కువగా ఉందని.. దీనికి ఏకైక పరిష్కారం అండర్ గ్రౌండ్ డ్రైనేజీ మాత్రమేనన్నారు. ఇప్పటికే ఇందుకు సంబంధించి డిపిఆర్ లు కూడా సిద్ధం చేసినట్లు చెప్పారు. త్వరలోనే అండర్ గ్రౌండ్ డ్రైనేజీ తీసుకొస్తామని ఎమ్మెల్యే దగ్గుపాటి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషన ర్ నాగరాజు, టిడిపి జిల్లా అధికార ప్రతినిధి సరిపూటి రమణ, మైనార్టీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి ఫిరోజ్ అహ్మద్, బీసీ సెల్ రాష్ట్ర నాయకుడు దలవాయి వెంకటనారాయణ, టిడిపి నాయకులు దాడి మల్లికార్జున, దాడిచంద్ర, దాడిరమేష్, రమణ సికిందర్, మణెమ్మ, ముస్తాక్, సురేష్, బిజెపి నాయకురాలు లక్ష్మీదేవి, టిడిపి నాయకులు కార్యకర్తలు మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

### గ్రామాల్లో తీవ్రమైన తాగునీటి ఇబ్బందులు...

# అధికారులకు పట్టదా?

### ప్రజా సమస్యల పరిష్కార వేదికలో అధికారుల నిలదీత



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** గ్రామాల్లో తాగునీటి ఎద్దడి తీవ్రంగా ఉందని, కళ్లెదుటే కృష్ణా జలాలు, తుంగభద్ర జలాలు పుష్కలంగా ప్రవహిస్తున్నాయని, అయినా ఆర్డబ్ల్యూఎస్ అధికారులు ప్రజలకు తాగునీటి సరఫరా చేయడంలో పూర్తిగా వైఫల్యం చెందారని, తాగునీటి సరఫరా సక్రమంగా కొనసాగించి తక్షణమే ప్రజల దాహార్తిని తీర్చాలని తెదేపా నాయకులు, మాజీ సర్పంచ్ బోధపాటి గోవిందప్ప అధికారులను నిలదీశారు. లత్తవరం గ్రామంలో తాగునీటి సమస్యను పరిష్కరించాలని కోరుతూ సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదికలో మాజీ సర్పంచ్ గోవిందప్ప సమస్యను అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. లత్తవరం, లత్తవరం తండా గ్రామస్తులతో కలిసి ప్రజా సమస్యల పరిష్కార వేదిక వద్దకు చేరుకున్న ఆయన అధికారులతో వాదనకు దిగారు. తాగునీటి సరఫరా సంబంధించి అధికారులు ప్రజా సమస్యల పరిష్కార వేదికకు రాకపోవడంతో తాసిల్దార్ ఎస్ మహబూబ్ బాషా వద్ద గ్రామస్తులు పడుతున్న తాగునీటి ఇబ్బందులను ఏకరూపెట్టారు. కాసేపటికి ఆర్డబ్ల్యూఎస్ జె ఈ ఈ ఐజయ్య అక్కడికి రావడంతో లత్తవరం గ్రామస్తులు తాగునీటి సరఫరా సక్రమంగా లేకపోవడంతో తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారని, ఓట్లు వేసి తెదేపా కూటమి ప్రభుత్వాన్ని అధికారంలోకి తీసుకొస్తే కనీసం తాగునీటి ఇబ్బందులు పరిష్కరించకపోతే ఎలాగని మమ్మల్ని గ్రామస్తులు నిలదీస్తున్నారని మాజీ సర్పంచ్ బోధపాటి గోవిందప్ప వాపోయారు. తమకు వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేస్తూ,పీఏబీఆర్ తాగునీటి సరఫరా కార్మికులు సమ్మెలోకి వెళ్ళినట్లు, దీంతో తాగునీటి సరఫరాకు అంతరాయం ఏర్పడిందని అధికారులు చెప్పే ప్రయత్నం చేశారు. వేతనాల సమస్య సంబంధిత గుత్తేదారులతో అధికారులు మాట్లాడి పరిష్కరించే విషయమని, తాగునీరు అందించకుండా గ్రామస్తులను ఇబ్బందులకు గురి చేస్తే ఎలాగని ఆయన ఆర్డబ్ల్యూఎస్ అధికారులను నిలదీశారు. తక్షణమే తాగునీటి సమస్యను పరిష్కరించాలని లేకపోతే పీఏబీఆర్ పంపింగ్ కేంద్రం వద్ద తామే తాగునీటి సరఫరాకు బాధ్యత తీసుకుంటామని ఆగ్రహం వ్యక్తం చేశారు. లత్తవరం, లత్తవరం తండాలో గ్రామాభివృద్ధి పూర్తిగా పడకేసిందని, చౌక ధరల దుకాణాల నిర్వహణ లో లోపాలు నెలకొన్నాయని, వాటిని పరిష్కరించి ప్రజలకు నిత్యావసరాలను సక్రమంగా అందేలా అధికారులు తమ దృష్టిని సారించాలని ఆయన కోరారు. జిల్లా అధికారులతో మాట్లాడి తాగునీటి సమస్యను పరిష్కరించేందుకు కృషి చేస్తామని తహశీల్దార్ ఎస్. మహబూబ్బాషా వారికి హామీ ఇచ్చారు. దీంతో గ్రామస్తులు తమ ఆందోళన విరమించారు.

## ఎస్సీ హాస్టల్ విద్యార్థి ఆచూకీ కనిపెట్టి తల్లిదండ్రులకు అప్పగించాలి

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్:** గుత్తి పట్టణంలోని ఎస్సీ ప్రీమెట్రిక్ బాలుర హాస్టల్లో వసతి పొందుతూ 9వ తరగతి చదువుతున్న వెన్నపూస గోపాల్ రెడ్డి అనే విద్యార్థి గత కొన్ని రోజుల క్రితం స్కూల్ కి వెళ్లి ఇంతవరకు హాస్టల్ కు, తల్లిదండ్రుల వద్దకు కూడా వెళ్లలేదని, వెంటనే విద్యార్థి ఆచూకీ కనిపెట్టి తల్లిదండ్రులకు అప్పగించాలని పిడిఎస్ యూ జిల్లా ప్రధాన కార్యదర్శి వీరేంద్ర ప్రసాద్ సోమవారం ఒక ప్రకటనలో జిల్లా పోలీసు శాఖ, ఎస్సీ సంక్షేమ శాఖ అధికారులను ఒక ప్రకటనలో కోరారు. విద్యార్థి కోసం చుట్టుపక్కల హాస్టల్ వార్డెన్, సిబ్బంది, తల్లిదండ్రులు గాలించిన ఎక్కడా కనిపించలేదని, గుత్తి పోలీస్ స్టేషన్లో కూడా ఫిర్యాదు చేశారని తెలిపారు. పోలీస్ అధికారులు, సిబ్బంది విస్తృతంగా, వేగంగా గాలింపు చర్యలు చేపట్టి విద్యార్థిని కనిపెట్టి వారి తల్లిదండ్రులకు అప్పగించాలని వీరేంద్ర ప్రసాద్ కోరారు.

## కుందుర్పి ఏపిఎంగా మస్తానప్ప



**కుందుర్పి, మేజర్ న్యూస్ :** కుందుర్పి మండల వెలుగు ఏపీఎంగా మస్తానప్ప సోమవారం పదవి బాధ్యతలు చేపట్టారు. గతంలో ఇక్కడ పనిచేస్తున్న ఏపీఎం హుస్సేన్ కళ్యానదుర్గంకి బదిలీ కాగా శెట్టూరులో ఏపిఎం విధులు నిర్వహిస్తున్న మస్తానప్ప బదిలీపై కుందుర్పి ఏపిఎం సోమవారం బాధ్యతలు చేపట్టినారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ నిబంధన ప్రకారం మహిళా సంఘాల సభ్యులకు అందించాల్సిన అన్ని రుణాలు అందిస్తామని కిందిస్థాయి ఉద్యోగులతో కలిసి రికవరీ విషయంలో జాగ్రత్తలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో వెలుగు సీసీలు వెంకటస్వామి, వీరతిమ్మప్ప, అకౌంట్ ఉంటే మహాదేవి యానిమేటర్లు పాల్గొన్నారు.

## మహాలక్ష్మి రూపంలో కొలువైన ఉద్భవలక్ష్మి అమ్మవారు

▸▸ మొదటి పేజీ తరువాయి

ఆలయ ప్రదాన అర్చకులు ద్వారకానాథ్ చార్యుల పర్యవేక్షణలో అర్చ కులు మయూరం బాలాజీచార్యులు వేకువ జామునే అమ్మవారిని మహాలక్ష్మి అలంకరణలో కొలువు తీర్చారు. అమ్మవారి మూల మూర్తికి పంచామృతాభిషేకం నిర్వహించి, పట్టు వస్త్రాలు, సుగంధ పుష్పాలతో అందంగా అలంకరిం చి, మహాలక్ష్మి రూపంలో ఉన్న అమ్మవారికి విశేష అర్చనలు, విశిష్ట బిపూజలు శాస్త్రోత్తంగా జరిపారు. అనంతరం భక్తులకు అమ్మవారి దివ్యదర్శన భాగ్యం కల్పించి వారికి తీర్థ ప్రసాదాలను పంపిణీ చేశారు. శరన్నవ రాత్రి ఉత్సవాల్లో భాగంగా లక్ష్మి అమ్మవారు రోజుకో రూపంలో భక్తులకు దర్శనం కల్పిస్తున్నారు. ఆలయ కార్యనిర్వహణ అధికారి సాకే రమేశ్ బాబు భక్తులకు ఏలాంటి అసౌకర్యాలు కలగకుండా అన్ని ఏర్పాట్లు కల్పించేందుకు చర్యలు చేపడుతున్నారు. ఈ కార్యక్ర మంలో ఆలయ అర్చకులు గుండురావు, సత్య, రామ కృష్ణ, సాయి శ్రీనివాస్, ఆలయ సిబ్బంది మారుతిప్ర సాద్, దీపక్, రామకృష్ణ, దరాఘవేంద్ర, దండా వెకంటేశులు, నరసింహులు, పెద్ద ఎత్తున భక్తజనం పాల్గొన్నారు.

## మట్కా బీటర్లు అరెస్టు... రూ.4040 నగదు స్వాధీనం

**కుందుర్పి, మేజర్ న్యూస్ :** మండల కేంద్రంమైన కుందుర్పిలో ఇద్దరు మట్కా బీటర్లను అరెస్టు చేసి వారి నుండి రూ.4040ల నగదు స్వాధీనం చేసుకున్నట్లు ఏఎస్సై విజయ్‌కుమార్ విలేకరులకు తెలిపారు.

## గుర్తుతెలియని వాహనం ఢీ కొని వ్యక్తి మృతి



**పామిడి, మేజర్ న్యూస్ :** మండలంలోని గజరాంపల్లి గ్రామ సమీపాన సోమవారం గుర్తుతెలియని వాహనం ఢీ కొనడంతో మేనుగ లాలెప్ప(55) మృతి చెందారు. స్థానికులు, పోలీసుల వివరాల మేరకు... పామిడి పట్టణంలోని అంబేద్కర్ కాలనీకి చెందిన లాలెప్ప గుత్తి ఆదర్శ పాఠశాలలో అటెండర్ గా విధులు నిర్వ హిస్తున్నారన్నారు. విధులు ముగించుకొని ద్విచక్ర వాహనంలో పామిడికి బయలు దేరాడన్నారు. సంఘటనాస్థలం వద్దకు రాగానే గుత్తి నుంచి అనంతపురం వైపునకు వెళ్తున్న గుర్తుతెలియని వాహనం ఢీ కొట్టడంతో తీవ్ర రక్తగాయాల పాలయ్యాడన్నారు. క్షతగాత్రున్ని స్థానికులు 108 వాహనంలో పామిడి ప్రభుత్వాసుపత్రికి తర లించారు. ప్రథమ చికిత్స నిర్వహించి మెరుగైన చికిత్సకు అనంతపురంనకు తరలించారు. చికిత్స పొందుతూ మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారన్నారు. మృతునికి భార్య లక్ష్మి, కుమార్తెలు బిందు, యోగిత, కుమారుడు కార్తీక్ ఉన్నారు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## కుందుర్పి ఈఏఆర్డీగా హరికృష్ణ బాలాజీ

**కుందుర్పి, మేజర్ న్యూస్ :** కుందుర్పి మండల విస్తరణ అధికారిగా హరికృష్ణ బాలాజీ సోమవారం పదవీ బాధ్యతలు చేపట్టారు. ఐదు సంవత్సరాలుగా కళ్యాణదుర్గం ఈఓఆర్డీ పనిచేస్తున్న హరికృష్ణ బాలాజీ కుందుర్పి ఈఓఆర్డీఓగా పదవీ బాధ్యతలు చేపట్టిన అనంతరం విలేకరులతో మాట్లాడుతూ మండల ప్రజలు అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు.

### నూతన ఎంపిడిఓగా పదవి బాధ్యతలు చేపట్టిన టి లక్ష్మినారాయణ



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని స్థానిక ఎంపిడిఓ కార్యాలయం నందు నూతన ఎంపిడిఓగా టి లక్ష్మినారాయణ సోమవారం పదవి బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ మాట్లాడుతూ యాడికి మండలం నుండి బదిలీపై బెలుగుప్ప ఎంపిడిఓగా పదవి బాధ్యతలు చేపట్టామన్నారు. ప్రజలు సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తానని ప్రజలకు అందుబాటులో ఉంటానని తెలిపారు. ఎంపడిఓ కార్యాలయ సిబ్బంది నూతన ఎంపిడిఓ టి లక్ష్మినారాయణకు స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ సిబ్బంది, పంచాయతీ సెక్రటరీలు తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీపీ బొంబాయి ఉమాదేవిని సన్మానించిన ఎంపిడిఓ

**యాడికి, మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని ప్రజా పరిషత్ కార్యాలయం నందు నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఎంపిపి బొంబాయి ఉమాదేవి, బొంబాయి రమేశ్ నాయుడు స్వగృహం నందు ఎంపిడిఓ వీరరాజు, ఈఓఆర్డి శశికళ సోమవారం ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రజా పరిషత్ కార్యాలయ సిబ్బంది, ఏఓ నాగేశ్వర రెడ్డి, ఇంజనీర్ అసిస్టెంట్ జ్యోతి తదితరులు పాల్గొన్నారు.



# అభివృద్ధికి సహకరించండి



**గుత్తి, మేజర్ న్యూస్ :** పట్టణ గ్రామీణా ప్రాంతాల అభివృద్ధికి సహకరించాలని గుమ్మనూరు నారాయణ అనంపతురం ఎంపి అంబికా లక్ష్మినారాయణను కోరారు. గుత్తి ఆర్ఎస్‌లోని సునామి జకనీమాత దేవాలయం ఆవరణంలో సోమవారం చేపట్టిన భోజనాల శాల నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమానికి ముఖ్య అతిథిలు హాజరైనా అనంతపురం ఎంపి అంబికా లక్ష్మినారాయణ, టిడిపి జిల్లా అధ్యక్షులు వెంకటశివుడు యాదవ్, గుంతకల్లు నియోజకవర్గ ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం, సోదరుడు గుమ్మనూరు నారాయణకు అరెకటికట కులస్తులు అమ్మవారి భక్తులు పూర్ణకుంభంతో ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా సునామీ జకనీ మాత ఆలయంలో అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భోజన శాల నిర్మాణానికి భూమి పూజకు టెంకాయలు కొట్టి ప్రారంభించారు. కాగా గుత్తి మున్సిపాలిటిలో తాగునీటి సమస్యలతో ఇబ్బందులు పడుతున్న ప్రజల సమస్యలను పరిష్కరించాలని ఎంపీని గుమ్మనూరు నారాయమణ కోరారు. అంతేకాకుండా పట్టణ గ్రామాల్లో నెలకొన్న సమస్యలు అభివృద్ధికి సంబందించి త్వరలోనే తమ దృష్టికి తీసుకువస్తామని సహకరించి అభివృద్ధికి సహయసహకారాలు అందించాలని ఆయన తెలియజేశారు. ఈ సందర్భంగా ఎంపి మాట్లాడుతూ గుత్తి మండల అభివృద్ధితో పాటు సునామీ జకనీమాత ఆలయ నిర్మాణానికి తమ వంతు సహకారం అందేలా కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణ అధ్యక్షులు ఎంకే చౌదరి, నాయకులు దిల్కాశీనా, చికెన్ శీనా, ప్రతాప్ రమేశ్, బసినేపల్లి రామాంజి, ఎంపార్పీఎస్ నాయకురాలు సునీత శ్రీకాంత్ చౌదరి, తిమ్మప్ప, రమేశ్, అరెకటిక కులస్తులు, టిడిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# చోద్యం చూస్తున్నారు..

▸▸ మొదటి పేజీ తరువాయి

వైద్య సేవలు అందించిన ఘటన, నార్పల మండల కేంద్రంలో వైద్య సిబ్బంది భర్త వైద్యం వికటించి ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన తీవ్ర దుమారం రేపిన నేపథ్యంలో అత్యంత జాగ్రత్తగా పూర్తి అవగాహనతో వ్యవహరించాల్సిన అధికార యంత్రాంగం నిత్య కృత్యం లాగే మరోసారి తమ నిర్లక్ష్యపు వైఖరి మరోసారి బయటపడింది. ఒకవేళ అతనికి వైద్యం వికటించి మృత్యువాత పడి ఉంటే బాధ్యులు ఎవరు అనేది ప్రస్తుతం ఉత్పన్నమవుతున్న ప్రశ్న......

### ప్రజల ప్రాణాలు గాలికి వదిలేసారా..

ఉమ్మడి జిల్లాలో అత్యంత పెద్ద ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి నిత్యం వందల వేల సంఖ్యలో రోగులు చికిత్సలు పొందుతుంటారు. ఇక్కడే ఒక విద్యార్థి వైద్య సేవలను అందిస్తుంటే ఉన్నతాధికారులు చోద్యం చూస్తున్నారా అంటూ ప్రశ్నిస్తున్నారు. అందరి సమక్షంలో వైద్యులు వైద్య సిబ్బంది వైద్య బృందం అందరూ చూస్తుండగానే అతను అత్యంత చాకచక్యంగా వైద్య సేవలను ఓ రోగికి అందించాడు. ఉమ్మడి అనంత జిల్లాలోని వైద్య శాఖ మంత్రి పరిధిలో ఇలాంటి తప్పిదం జరిగిందంటే రాష్ట్రవ్యాప్తంగా ఎలాంటి పరిస్థితి నెలకొందో ఇట్టే అర్థమవుతుంది. ఇలాంటి పరిస్థితి వల్ల ప్రజల ప్రాణాలు గాలికి వదిలేసారా అంటూ తీవ్ర స్థాయిలో విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఏకంగా ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలోనే ఇలాంటి దౌర్భాగ్యమైన పరిస్థితి నెలకొని ఉండడంతో ఇంతటి దుర్భరమైన పరిస్థితికి కారణమైన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

### ఆసుపత్రిలో వ్యవహారం గందరగోళం

ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలోని వ్యవహారం అంతా గందరగోళంగా మారింది. ఎటు చూసినా నిర్లక్ష్యపు నీడ వెంటాడుతోంది. వైద్యులు వైద్య సిబ్బంది సెక్యూరిటీ సిబ్బంది సమక్షంలో ఓ టెక్నీషియన్ విద్యను అభ్యసిస్తున్న ప్రైవేటు కాలేజీ యాజమాన్యానికి చెందిన విద్యార్థి యదేచ్ఛగా వైద్య సేవలు అందిస్తుంటే ప్రభుత్వ యంత్రాంగం ఏమి చేస్తోంది అంటూ ప్రశ్నిస్తున్నారు. ఏకంగా ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలోనే ఇలాంటి గందరగోళమైన పరిస్థితి నెలకొనడంపై తీవ్ర స్థాయిలో విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ప్రైవేటు కళాశాలకు చెందిన కనీసం విద్యను పూర్తి చేయని విద్యార్థి వైద్య సేవలను అందిస్తుంటే పర్యవేక్షించాల్సిన వైద్యులు ఏమి చేస్తున్నారు. పేద ప్రాణాలు అంటే వారికి లెక్క లేదా అంటూ ప్రశ్నిస్తున్నారు. ప్రస్తుతం వైద్య ఆరోగ్య పరిస్థితి అత్యంత దారుణమని తీవ్రంగా విమర్శిస్తున్నారు.

### విచారిస్తామని ఉన్నతాధికారుల నిర్లక్ష్య సమాదానం

నగరంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో ఆదివారం రాత్రి చోటు చేసుకున్న సంఘటనపై ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కె ఎస్ ఎస్ వెంకటేశ్వరరావు రేపు విచారిస్తామని నిర్లక్ష్యంగా సమాధానం ఇస్తున్నారు. సాధారణంగా జిల్లా వ్యాప్తంగా ఈ కథనం సంచలనంగా మారిన నేపథ్యంలో వైద్య సేవలు అందుతున్నాయా లేదా అన్న అంశంలో త్వరితగతిన విచారించాల్సిన అధికారులు తీవ్ర నిర్లక్ష్యం చేస్తున్నారంటూ విమర్శలు వినిపిస్తున్నాయి. ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో ఇలాంటి సంఘటనలు చోటు చేసుకోకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవడానికి ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చేసే దిశగా అధికారులు తమ నిర్ణయాలను తీసుకోవాల్సిన అవసరం ఉంది. ఇప్పటికైనా అధికార యంత్రాంగం తమ మొద్దు నిద్రను వీడి ఇలాంటి నకిలీ వైద్యుల విద్యార్థులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

# మండలంలో జోరుగా బిజెపి సభ్యత్వ నమోదు



**కుడేరు, మేజర్ న్యూస్ :** కూడేరు మండలంలో బిజేపి సభ్యత్వ నమోదు చాలా జోరుగా జరిగింది. రాష్ట్రంలో భారతీయ జనతాపార్టీ బోలపేతం కుల మతాలకతీతంగా అన్ని వర్గాలకు పార్టీలో భాగస్వామ్యం కల్పించడానికి ప్రధాని నరేంద్రమోడి రాష్ట్ర మంత్రి సత్యకుమార్ యాదవ్ ఆదేశాల మేరకు చేపట్టిన పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమానికి ప్రజల నుండి అనుహ్యా స్పందన లభించింది అని ఉరవకొండ అసెంబ్లీ కీన్వనర్ కొనకొండ్ల రాజేశ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజేపి అనంతపురం జిల్లా అధ్యక్షులు సందిరెడ్డి శ్రీనివాసులు, బిజేపి రాష్ట్ర మాజీ కార్దయర్శి చింరజీవి రెడ్డి, సీనియర్ నాయకులు దగ్గుపాటి సౌభాగ్య శ్రీరామ్, బిజేవైఎం నాయకులు బాలకృష్ణ, రమేశ్ మండల అధ్యక్షులు ఆంజినేయులు, వెంకటేశ్, మలోబులు, రామాంజినేయులు తదితర నాయకులు, కార్యకర్తలు, పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# వచ్చే ఫిర్యాదులను ప్రాధాన్యతగా పరిష్కరించండి

▸▸ మొదటి పేజీ తరువాయి

స్వీకరించారు. స్థానిక పోలీసు కాన్ఫరెన్స్ హాలులో నిర్వహించిన ఈ కార్యక్రమాని జిల్లా నలమూలల నుండీ ప్రజలు విచ్చేసి తమ సమస్యలపై స్వేచ్ఛగా పిటీషన్లు అందజేశారు. ఎస్పీ గారు పిటీషనర్లతో ముఖాముఖి మాట్లాడారు. లోతుగా వారి సమస్యలను విని అక్కడికక్కడే సంబంధిత పోలీసు అధికారులకు ఫోన్ చేసి సదరు ఫిర్యాదులపై చట్టపరంగా చర్యలు తీసుకునేలా ఆదేశాలు జారీ చేశారు. కుటుంబ కలహాలు, భార్యాభర్తల గొడవలు, రస్తా వివాదాలు, తదితర అంశాలపై ఫిర్యాదులు అందాయి. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీతో పాటు మహిళా డీఎస్పీ ఎస్ మహబూబ్ బాషా కూడా ప్రజల నుండీ పిటీషన్లు స్వీకరించారు.

# విద్యార్థినికి ఆర్థిక సాయం అందజేసిన వైఎస్ఈఎస్ డైరెక్టర్ టి జయన్న



**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ :** బెలుగుప్ప మండలంలోని దుద్దేకుంట గ్రామానికి చెందిన శేకరప్ప, ఎర్రమ్మ దంపతులు 5వ సంతానం విజయలక్ష్మి హార్టీసెట్-2024 పరీక్ష ఫలితాల్లో స్టేట్-1 ర్యాంకు సాధించింది. ఆరుగురు సంతానం కావడంతో ఆర్థిక సమస్యలతో సతమతమవుతున్నారు. విజయవాడకు కౌన్సిలింగ్ వెళ్లడానికి కూడా కనీసం చార్జీల ఖర్చులకు కూడా లేకుండా ఇబ్బంది పడుతున్నారు. విషయం మిత్రుడు వంసత్‌కుమార్ తనకు తెలపడంతో గుంతకల్లు వైఎస్ఈఎస్ కంప్యూటర్ శిక్షణ సంస్థ డైరెక్టర్ టిజయన్న తన వంతు సహాయంగా చిన్న ఆర్థిక సాయం అందించి వాళ్ల బాబాయ్‌తో ఫోన్‌లో మాట్లాడుతూ భవిష్యత్తులో కూడా ఏదైనా అవసరం ఉంటే నేను ఆ అమ్మాయి చదువుకోవడానికి ఆర్థిక సహాయం అందిస్తానని జయన్న తెలిపారు. హార్టీకల్చర్ విభాగంలో మంచి పరిశోధనలు చేసి మన జిల్లాకు ఉపయోగపడే విధంగా ముందుకు వెళ్లాలని ఆ చదువుల తల్లిని ఆకాంక్షించారు.

# సంతాన లక్ష్మి అలంకరణలో చౌడేశ్వరి దేవి..



**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** అనంతపురం గుత్తి రోడ్డు శ్రీ చౌడేశ్వరి దేవి ఆలయంలో దేవి శరన్నవరాత్రుల్లో భాగంగా ఐదవ రోజు సోమవారం అమ్మవారు సంతాన లక్ష్మి అలంకరణలో దర్శనమిచ్చారు. పెద్ద సంఖ్యలో నగర ప్రజలు అమ్మవారిని దర్శించుకున్నారు. ప్రత్యేక పూజలు మహా మంగళహారతి అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలను వినియోగించారు.

# మహాచండిగా జగదాంబ మాత



**గుత్తి, మేజర్ న్యూస్ :** శరన్నవరాత్రి మహోత్సవం 5వ రోజు దుష్టశక్తులను సంహరించే మహా చండీగా శ్రీ జగదాంబ మాత సోమవారం భక్తులకు దర్శనమిచ్చింది. ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు మారుతీప్రాద్ అమ్మవారికి ప్రత్యేకంగా ఆలంకరించి సుప్రభాతం పంచామృత సుగంధ ద్రవములతో నవ కలశ అభిషేకం, మహాగణపతి హోమము, చండీ హోమము, శ్రీ సూక్త హోమం మహామంగళహారతి నిర్వహించారు. ఈ పూజ కార్యక్రమానికి ప్రసిడెంట్ జగన్నాధ రావు, పరుశురాముడు, శకుంతల ఆయా ప్రాంతాల్లో నుండి విచ్చేసిన భక్తులు పాల్గొన్నారు.

# నూతన ఎంపిడిఓకు సన్మానం



**గుత్తి, మేజర్ న్యూస్ :** గుత్తి మండలం నూతన ఎంపిడిఓగా బాధ్యతలు తీసుకున్న ఎంపిడిఓ ప్రభాకర్ నాయక్‌ను ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్‌లు సోమవారం సన్మానించారు. సాదారణ బదిలీలో భాగంగా పామిడి నుండి గుత్తి ఎంపిడిఓ స్వీకరించిన ప్రభాకర్ నాయక్‌ను ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్‌లు లక్ష్మణ్ రావు, రామాంజి, రాజేంద్ర సుధాకర్, తిరుపాల్‌నాయక్ తదితరులు శాలువా వేసి పూలమాలలతో సన్మానించారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ మాట్లాడుతూ విధులలో పారదర్శకంగా పనిచేయాలన్నారు. జాబ్ కార్డు కలిగిన ప్రతి ఒక్కరికి ఉపాధి పనులు కల్పించాలని ఆయన ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది, ఉపాధి హామీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి గ్రామంలో ఉపాధి పనులు కల్పించాలి

▸▸ మొదటి పేజీ తరువాయి

కందకాలను ప్రతివారం 30 చేపట్టాలన్నారు. హార్టికల్చర్ ప్లాంటేషన్ కు సంబంధించి ఇంకా 709 ఎకరాల పెండింగ్ ఉందని, వారంలో లక్ష్యం పూర్తి కావాలని, ఇందులో జిల్లాను రాష్ట్రంలోనే మొదటి స్థానంలో ఉండేలా చూడా లన్నారు. ఇన్స్టిట్యూషనల్ ప్లాంటేషన్ కు సంబంధించి రెండు కిలోమీటర్ల లక్ష్యం ఉండగా, ఈ వారంలో లక్ష్యం చేరుకోవాలన్నారు. బ్లాక్ ప్లాంటేషన్ మూడెకరాల లక్ష్యం ఉండగా, వారం రోజుల్లోపు పూర్తి చేయాలన్నారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని, ఉపాధి హామీ కింద చేపట్టిన లక్ష్యాలను ఎప్పటికప్పుడు చేరుకోవాలన్నారు. అగ్రికల్చర్ కింద బండ్ ప్లాంటేషన్ 453 ఎకరాలు ఉండగా, 7 రోజుల్లోగా లక్ష్యం పూర్తి చేయాలని, లేకపోతే చర్యలు తీసుకునేందుకు వెనకాడమన్నారు. ప్రతి గ్రామ పంచాయతీలోనూ ఉపాధి హామీ పనులను తప్పనిసరిగా కల్పించాలని, ఏదైనా గ్రామపంచాయతీలో ఉపాధి పనులు జరగకపోతే సంబంధిత ఫీల్డ్ అసిస్టెంట్ పై చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో వేజ్ రిపోర్ట్ మరింత మెరుగుపడాలని, ఎస్.సి, ఎస్.టి కుటుంబాలకు కేటాయించిన లక్ష్యానికి అనుగుణంగా ఉపాధి పనులు కల్పించాలని ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో డ్వామా పిడి సలీమ్ భాష, వ్యవసాయ శాఖ జిల్లా అధికారి ఉమామహేశ్వరమ్మ, హౌసింగ్ పిడి శైలజ, హార్టికల్చర్ డిడి నరసింహారావు, ఏపీఎంఐపిడి రఘునాథరెడ్డి, పశు సంవర్ధక శాఖ జెడి వెంకటస్వామి, పీఆర్ ఎస్ఈ జహీర్ జహీర్ అస్లాం, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ చండికాదేవి అలంకరణలో అమ్మవారు



**యాడికి, మేజర్ న్యూస్ :** శరన్నవరాత్రులను పురస్కరించుకొని మండలం లోని ఆయా అమ్మవారి ఆలయాల యందు అర్చకులు భక్తుల ఆధ్వర్యంలో సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారి ఆలయాల యందు ఉదయం యాగశాల ప్రవేశం, మహాగణపతి పూజ, గంగపూజ, నవగ్రహ జపములు హోమం, దేవి అభిషేకం, రుద్రాభిషేకం, సుందరకాండ పారాయణం, సహస్ర కుంకుమార్చన, మహామంగళహారతి తీర్థ ప్రసాద వినియోగం, సాయంత్రం ప్రదోషకాల పూజ అంకురార్పణ శతనామ కుంకుమార్చన అమ్మోరు పల్లకి సేవ, వేద పారాయణం స్వస్తి పఠనం విశేష హారతులు, మహా మంగలహారతి అనంతరం భక్తులకు ప్రసాదం పంపిణీ చేశారు. యాడికి కన్యాక పరమేశ్వరి ఆలయం నందు అమ్మవారిని పెద్దమ్మ తల్లి ఆలయం నందు అమ్మవారిని ప్రత్యేకంగా ఆలంకరించారు. రాయలచెరువు గ్రామం యల్లమ్మ తల్లి, పొలిమేర పెద్దమ్మ ఆలయం నందు అమ్వమారిని చండికాదేవి గా ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీ చండికా దేవిగా భక్తులకు అమ్మవారు దర్శనం ఇచ్చారు. రామరాజు పల్లి వద్దిరాల పెద్దమ్మ ఆలయం నందు అమ్మవారిని ప్రత్యేకంగా ఆలంకరించారు. మండల పరిధిలోని ఆయా ఆలయాలలో భక్తులు భక్తిశ్రద్ధలతో అమ్మవారికి తమ మొక్కులు చెల్లించుకున్నారు.

# పకడ్బందీగా ఉచిత ఇసుక విధానం అమలు..

**పుట్టపర్తి మేజర్ న్యూస్:**

శ్రీ సత్యసాయి జిల్లాలో పకడ్బందీగా ఉచిత ఇసుక విధానం అమలు చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ పేర్కొన్నారు. సోమవారం కలెక్టర్ కార్యాలయంలో ఉచిత ఇసుక విధానం అమలుపై జిల్లా ఎస్పీ రత్న, జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్‌లతో కలసి మాట్లాడారు. జిల్లాలో ఇసుక రీచ్‌లు వర్షాకాలం వల్ల పనిచేసేందుకు వీలు పడలేదని,అక్టోబర్ 15వ తేదీ తర్వాత జిల్లాలో ఉన్న ఇసుక రీచలు మాన్యువల్ ఆపరేషన్ లో ఉంటాయన్నారు. ఎవరికైనా పట్టా భూమిలో ఇసుక రీచ్‌లు ఉంటే ఇసుకను డికాస్ట్ చేసి ఉపయోగించుకోవచ్చని, వినియోగదారులకు ఇవ్వాలనుకుంటే తమ దృష్టికి తీసుకురావాలని, వాటిని వాడుకలోకి తీసుకొస్తామన్నారు.

అందరి నుంచి ఫీడ్ బ్యాక్ తీసుకొని రాష్ట్రం మొత్తం ఒక యూనిఫామ్ రేట్లను ఇవ్వడం జరిగిందని, ఇందుకు సెప్టెంబర్ 14న జీవో 52 ఇవ్వడం జరిగిందన్నారు. రవాణాదారులు ఎక్కువ ధర అడిగితే వినియోగదారులు మోసపోకుండా ఉండేందుకు ఈ పద్ధతిని పెట్టడం జరిగిందన్నారు. రవాణా చార్జీలకు సంబంధించి 0-10 కిలోమీటర్లకు ట్రాక్టర్ కు (4.5 మెట్రిక్ టన్నులు) 13.5 రూపాయలు, 6 టైర్ కు (10 మెట్రిక్ టన్నులు) 10.7 రూపాయలు, 10/12 టైర్ వాహనాలు (18/20 మెట్రిక్ టన్నులు) 9.4 రూపాయలు నిర్ణయించడం జరిగిందన్నారు. అలాగే 10-20 కిలోమీటర్లకు ట్రాక్టర్ కు (4.5 మెట్రిక్ టన్నులు) 12.8 రూపాయలు, 6 టైర్ కు (10 మెట్రిక్ టన్నులు) 10.2 రూపాయలు, 10/12 టైర్ వాహనాలు (18/20 మెట్రిక్ టన్ను లు) 8.9 రూపాయలు నిర్ణయించడం జరిగిందని పేర్కొన్నారు. ఇసుక బుకింగ్ కు సంబంధించి ఏపీ శాండ్ మేనేజ్మెంట్ సిస్టంని రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రారంభించడం జరిగిందని తెలిపారు. ఆన్లైన్‌లో



https://sand.ap.gov.in/. ఇసుక కోసం దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. ఇది హైబ్రిడ్ సిస్టం అని వచ్చేవారానికి ఓపెన్ చేయడం జరుగుతుందని, వారానికి ఒకసారి బుక్ చేసుకోవచ్చని, టికెట్ బుకింగ్ తత్కాల్ సిస్టం లాగా ఇది ఉంటుందన్నారు. ఇసుక బుక్ చేయడంతో పాటు ఏ రోజు డెలివరీ కావాలి, సొంత వాహనంలో ఇసుక తీసుకెళ్తారా, లేదా నా దగ్గర వాహనం లేదు ప్రభుత్వం వారే డెలివరీ చేయాలని కూడా అడగవచ్చన్నారు. ప్రభుత్వం తరపునుంచి నాణ్యతను బట్టి వాహనం కేటాయించడం జరుగుతుందని తెలిపారు. పక్క జిల్లాలైన అనంతపురం, కడప జిల్లా వారికి కూడా ఇక్కడ ఇసుక రవాణాకు అనుమతించడం జరిగిందన్నారు.

జిల్లాకు సంబంధించి సిసి రేవు, పిసి రేవులలో ఇసుక ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకున్నట్లు వివరించారు ప్రస్తుతం 1,15,000 మెట్రిక్ టన్నులకు పైగా ఇసుక నిల్వ ఉన్నట్లు తెలిపారు. ప్రతిరోజు ఈ రెండు స్టాక్ యార్డుల ద్వారా 4 వేల మెట్రిక్ టన్నులు ఇసుకను సరఫరా చేయుటకు చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. ఇసుక ధర ఉచితం కాగా నిర్వహణ ఖర్చుల కింద అన్ని పన్నులతో కలిపి ఒక టన్నుకు రూ.399 ల మొత్తం ఆన్లైన్లో ద్వారా చెల్లించి ఇసుకను పొందవచ్చునని తెలియజేశారు. సొంత వాహనం ఉంటే టైం స్లాట్ ఇవ్వడం జరుగుతుందని, ఆ సమయా నికి లొకేషన్ కి వెళ్తే ఇసుక రీచ్ నుంచి ఇసుకను తీసుకొని వెళ్లవచ్చన్నారు. చట్టవిరుద్ధ కార్యకలాపా లైన నిల్వ, బ్లాక్ మార్కెటింగ్, రీసైకిల్ చేయడం, అక్రమ రవాణాపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని పేర్కొన్నారు. జిల్లాలో హెల్ప్ లైన్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. జిల్లా స్థాయి టాస్క్ ఫోర్స్ ఏర్పాటు చేయడం జరిగిందని, వివిధ శాఖల నుంచి టీంలను ఏర్పాటు చేయడం జరిగిందని, వారు ఆకస్మిక తనిఖీలు చేస్తారన్నారు. వివరాలు అందించేందుకు, సులభతరం చేయడం కోసం హెల్ప్ డెస్క్ పని చేస్తుందన్నారు. రాష్ట్రస్థాయిలో కమాండ్ కంట్రోల్ సెంటర్ ఉంద ని, వారు కూడా ఐవీఆర్ఎస్ కాల్స్ సిస్టంతో ఇసుక పంపిణీ ఎలా జరుగుతోంది, ఎక్కడెక్కడ సమస్యలు ఉన్నాయి, వినియోగదారుల సంతృప్తి స్థాయి తెలుసుకోవడం, ఫీడ్ బ్యాక్ తీసుకొని మాకు తెలియజేస్తున్నారని, వినియోగదారులు ఫోన్ వచ్చినప్పుడు స్పందించి వివరాలు తెలియజేస్తే ఇసుక విధానం మరింత బాగా అమలు చేయడానికి ఉపయోగపడు తుందన్నారు.

. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ జిల్లాలో అక్రమ ఇసుక తవ్వకాలు, రవాణా, నిల్వ, బ్లాక్ మార్కెటింగ్‌పై రోజువారీగా కేసులు రిజిస్టర్ చేయ డం జరుగుతోందన్నారు. ఎన్ఫోర్స్మెంట్ మరింత బలోపేతం చేస్తామన్నారు. మండల స్థాయిలో ఎస్హెచ్ఓ, తహసీల్దార్ లు సమన్వయంతో పని చేయడం జరుగుతోందని, జిల్లాస్థాయిలో జిల్లా స్థాయి టాస్క్ ఫోర్స్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. డయల్ 100, 102కి ఫోన్ చేసి ఎక్కడైనా అక్రమ తవ్వకాలు, రవాణా జరుగుతుంటే ఫిర్యాదులు చేయవచ్చని, ఫిర్యాదులపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని పేర్కొన్నారు. ఇసుక డెలివరీ అడ్రస్ పై మానిటర్ చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో, జిల్లా మైనింగ్ శాఖ అధికారి షేక్ అమీర్ భాష, ధర్మవరం ఆర్డీవో మహేష్, గ్రౌండ్ వాటర్ అధికారి పాల్గొన్నారు.



## మద్యం షాపులలో కల్లుగీత కార్మికుల సొసైటీకి
# 10 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలి

**ఏపీ చేతిదారుల సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె రామాంజనేయులు**

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం కొత్త మద్యం పాలసీలో భాగంగా మద్యం షాపుల కేటాయింపులో 10 శాతం రిజర్వేషన్లు కల్లుగీత వృత్తి కార్మికుల సొసైటీకి అమలు చేయాలని ఏపీ చేతి వృత్తిదారుల సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే రామాంజనేయులు డిమాండ్ చేశారు. సోమవారం అనంతపురం కలెక్టరేట్లో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో జిల్లా చేతి వృత్తిదారుల సమైక్య నాయకులతో కలిసి అధికారులకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా చేతి వృత్తిదారుల సమైక్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే రామాంజనేయులు, సమాఖ్య రాష్ట్ర కార్యనిర్వక అధ్యక్షులు సి లింగమయ్య మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నూతన మద్యం పాలసీలో కల్లుగీత కుల సామాజిక వర్గానికి 10% షాపుల రిజర్వేషన్లు అమలు చేయాలని నిర్ణయించింది. అయితే కల్లుగీత సామాజిక వర్గంలో కల్లుగీత కార్మికులుగా అనేకమంది ఆ వృత్తిని వదిలిపెట్టి ఇతర వ్యాపారాలు, వ్యాపకాలు చేసుకొని ఆర్థికంగా స్థిరపడ్డారని, దీనివల్ల ఈ రిజర్వేషన్లు అమలులో కేవలం డబ్బున్న వారికి మాత్రమే 10 శాతం షాపులు ఇవ్వడం వల్ల అనేక సంవత్సరాలుగా తరతరాలుగా కల్లుగీత కార్మికుని గా వృత్తిని చేసుకుంటున్న వారికి అన్యాయం జరుగుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం దయచేసి మద్యం షాపులలో కల్లుగీత సొసైటీలకు మాత్రమే 10% శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని చేసి కల్లుగీత కార్మికులకు న్యాయం చేయుటకు తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో గొర్రెలు, మేకలు పెంపకదారుల సంఘం రాష్ట్ర కార్యదర్శి కె పోతులయ్య ,చేతి వృత్తిదారుల సమాఖ్య జిల్లా కార్యదర్శి సివి హరి కృష్ణ, జిల్లా ఉపాధ్యక్షుడు సి నాగప్ప, నగర అధ్యక్షులు గోవిందరాజులు, నగర కార్యదర్శి వీరాంజి ,నగర గౌరవ అధ్యక్షురాలు ఈశ్వరమ్మ, గొర్లు మేకల పెంపకార్ల సంఘం జిల్లా నాయకులు బండి వెంకట రాముడు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ మహా చండి అలంకారంలో
# ఉరగాద్రి చౌడేశ్వరి దేవి



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** పట్టణంలో పలు ఆలయాల్లో విజయదశమి నవరాత్రి ఉత్సవాలు కొనసాగుతున్నాయి. పట్టణంలో కొండ దిగున వెలసిన దేవాంగుల కుల దైవం ఊరగాద్రి చౌడేశ్వరి దేవి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా భక్తులకు శ్రీ మహా చండీ దేవి రూపంలో దర్శనమిచ్చారు. ఆలయ చైర్మన్, ట్రస్టీ కొత్త శరత్ ఆదేశాల మేరకు ఆలయ అర్చకులు ఆశ్వయుజ శుద్ధ పంచమి సోమవారం వేకువ జామునే అమ్మవారిని మహా చండీ దేవి రూపంలో అందంగా అలంకరించి కొలువు దీ ర్చారు. అనంతరం ఆలయ అర్చకులు అమ్మవారికి విశేష అర్చనలు, విశిష్ట పూజలు జరిపారు. తదుపరి ఉదయం నుంచి రాత్రి 9 గంటల వరకు భక్తులకు అమ్మవారి దర్శన భాగ్యం కల్పించారు. భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి అమ్మవారిని దర్శించుకుని ఆమె ఆశీర్వచనం తీసుకుని, తమ మొక్కులు తీర్చుకున్నారు. ఆలయ కమిటీ నిర్వాహకులు భక్తులకు తీర్థప్రసాదాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ నిర్వాహకులు, సమస్త భక్త జనం పాల్గొన్నారు. పట్టణంలోని జగదీశ్వరి ఆలయం, శ్రీ లక్ష్మి వెంకటేశ్వర దేవాలయంలో నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని అమ్మవారు శ్రీ మహా చండీ దేవి రూపంలో భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. భక్తులు విశేషంగా తరలివచ్చి అమ్మవారి ఆశీర్వచనం దర్శించుకున్నారు.

## అర్బన్ బ్యాంక్ ఆధ్వర్యంలో
# దేవి శరన్నవరాత్రి మహోత్సవాలు

**ముఖ్య అతిథిగా పాల్గొన్న అనంత అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్**



**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** అనంతపురం నగరంలో స్థానిక సుభాష్ రోడ్డు శ్రీకృష్ణదేవరాయ భవన్ ప్రాంగణంలో దేవీ నవరాత్రుల మహోత్సవంలో భాగంగా ఐదవ రోజు శ్రీ మహాచండి మాత రూపంలో అమ్మవారు సాక్షాత్కరించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన అనంత అర్బన్ శాసనసభ్యులు దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్ అమ్మవారిని దర్శనం చేసుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేవి నవరాత్రి ఉత్సవాలను అర్బన్ బ్యాంక్ వారు రెండవ సంవత్సర నిర్వహించడం చాలా శుభ పరిణామమని, అందులో భాగంగా తనకు అమ్మవారి దర్శన భాగ్యం కలిగించినందుకు అనంతపురం అర్బన్ బ్యాంక్ పాలకవర్గ సభ్యులకు సిబ్బందికి పేరు పేరునా మనస్ఫూర్తిగా ధన్యవాదాలు తెలుపుతూ..100 సంవత్సరాల చరిత్ర గల ఈ అర్బన్ బ్యాంక్ సేవలు అనంత నగర ప్రజలు విస్తృతంగా వినియోగించుకోవాలని బ్యాంకింగ్ రంగంలో అనంతలోనే అగ్రస్థానం సంపాదించుకోవాలని చైర్మన్ జే ఎల్.మురళీధర్ నేతృత్వంలో బ్యాంక్ అభివృద్ధి చాలా వేగంగా పుంజుకున్నదని ఆయన గత పాలకవర్గంలో ఆయన చేసిన పరిపాలన ఆయనని రెండవసారి చైర్మన్ కావడానికి దోహదపడిందని అన్నారు. అర్బన్ బ్యాంక్ ఖాతాదారులు డిపాజిట్ దారులు బ్యాంక్ శ్రేయోభిలాషులకు పేరుపేరునా అమ్మవారి దయా కరుణ కృపా కటాక్షలతో బ్యాంక్ మరింత అభివృద్ధి పథంలో వెళ్లాలని కోరుకుంటున్నానని తెలిపారు . కార్యక్రమానికి చైర్మన్ జే ఎల్.మురళీధర్ అధ్యక్షత వహించగా దేవి శరన్నవరాత్రి మహోత్స వేడుకలు సాయంత్రం జరిగిన సాంస్కృతిక కార్యక్రమాలలో కూచిపూడి నృత్యాలు ఎంతగానో భక్తులను ఆకట్టుకున్నాయి. పెద్ద ఎత్తున భక్తులు పాల్గొని అమ్మవారి ఆశీస్సులు తీసుకొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ గోల్డ్ బాష, పాలకవర్గ సభ్యులు రోళ్ల భాస్కర్ మాగిశెట్టి.చంద్రశేఖర్ ,కృష్ణకుమార్, బావిగడ్డి రమణయ్య, సుంకర రమేష్ బ్యాంక్ సిబ్బంది పాల్గొన్నారు.



# చంకీల అలంకరణలో అమ్మవారు..

**అనంతపురం విద్య మేజర్ న్యూస్:** అనంతపురం అశోక్ నగర్ శ్రీ సత్యనారాయణ స్వామి దేవాలయంలో దేవి శరన్నవరాత్రుల్లో భాగంగా ఐదవ రోజు సోమవారం అమ్మవారు చంకీల అలంకరణలో నయన మనోహరంగా సాక్షాత్కరించారు. ప్రత్యేక పూజలు మహా మంగళహారతి అనంతరం ఆలయ అధ్యక్షులు ఫణి రాజు, జగన్నాథం, కిషోర్, బద్రి తదితర కమిటీ సభ్యులు భక్తులకు తీర్థ ప్రసాదాలను వితరణ గావించారు.

## పదవి బాద్యతలు చేపట్టిన
# ఈఓఆర్‌డీ వై నాగేశ్వర శాస్త్రి



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని స్థానిక ఎంపిడిఓ కార్యాలయం నందు నూతన ఈఓఆర్‌డిగా వై నాగేశ్వర శాస్త్రి పదవి బాద్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఈఓఆర్‌డి మాట్లాడుతూ పెద్దవడుగూరు మండల నుండి బదిలీపై బెలుగుప్ప ఈఓఆర్‌డిగా పదవి బాద్యతలు చేపట్టామన్నారు. ప్రజల సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తానని తెలిపారు. ఎంపీడిఓ సిబ్బంది నూతన ఈఓఆర్‌డి వైనాగేశ్వరరావు స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు, ఎంపిడిఓ సిబ్బంది తదితరులు పాల్గోన్నారు.

# సిక్స్ వే నుండి శింగనమలకు పోవడానికి బ్రిడ్జి నిర్మాణం చేపట్టండి..

## – శింగనమల నుండి అనంతపురంనకు వెళ్ళాలంటే తీవ్ర ఇబ్బందులు



**శింగనమల,మేజర్ న్యూస్ :**అనంతపురం జిల్లా కేంద్రం నుండి తాడిపత్రి మీదుగా వెలుతున్న సిక్స్ వే రహదారి నిర్మాణంలో భాగంగా శింగలమలకు వెళ్ళే ప్రధాన రహదారి లేకుండా తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నామని శింగనమల యువత పోరాటానికి సిద్ద పడుతున్నారు. సోమ వారం శింగనమల నియోజకవర్గ కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయంలో ఎర్పాటు చేసిన గ్రీవెన్స్ లో రామచరణ్ యాదవ్ ,మనోజ్ కుమార్ రాయల్ , మరికొంతమంది యువకుల ఆధ్వర్యంలో ఫిర్యాదు చేయడం జరిగింది.శ్రీ రంగ రాయుల చెరువు మరువకొమ్మ వద్ద ఫ్లైఓవర్ బ్రిడ్జి నిర్మాణం చేపట్టకుండా శింగనమలకు వచ్చేటప్పుడు సర్వీస్ రోడ్డు ఎర్పాటు చేసి అనంతపురంనకు వెళ్ళాలంటే శివపురం గ్రామ సమీపంలో సర్కిల్ ఏర్పాటు చేయడం సరికాదని వారు ఆందోళన వ్యక్తం చేశారు.దీంతో బస్సులు మరువకొమ్మ వద్ద కాకుండా శివపురం వద్ద నిలబెడుతున్నారని వారు తెలియజేశారు. మహిళలు,వృద్ధులు,వికలాంగులు తీవ్ర ఇబ్బం దులు పడుతున్నారని అన్నారు.శింగనమలకు రావడానికి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వెంటనే సమస్యను పరిష్కరించాలని కోరారు.లేదంటే ప్రధాన రహదారిపై ధర్నా , రాస్తారోకో నిర్వహిస్తామని తెలియజేశారు.

# శ్రీరామిరెడ్డి తాగునీటి కార్మికులకు జీతాలు చెల్లించాలి

## – ఏపీ రైతు సంఘం



కనేకల్లు మేజర్ న్యూస్ : నీలకంఠాపురం శ్రీరామ్ రెడ్డి త్రాగునీటి పథకం కార్మికులు కు జీతభత్యాలు చెల్లించి వారి కుటుం బాల్లో దసరా సంబరాలు జరుపుకునేలా జిల్లా కలెక్టర్ స్పందించాలని ఏపీ రైతు సంఘం ఆధ్వర్యంలో స్థానిక తహసిల్దార్ ఫణి కుమార్ కు సోమవారం వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఏపీ రైతు సంఘం మండల కార్యదర్శి జై చంద్ర రెడ్డి సిపిఎం మండల కార్యదర్శి కోరి నాగరాజు మాట్లాడుతూ నీలకంఠాపురం శ్రీరామరెడ్డి త్రాగునీటి పథకం కార్మికులకు జీతాలు చెల్లించలేదని గత నెల 5 నుండి 18 వరకు సమ్మె నిర్వహించారు. త్రాగునీటి కార్మికుల సంఘం విరిమించాలని పై అధికారులతో మాట్లాడి 15 రోజుల్లోపు మీ జీతభత్యాలను ఇప్పిస్తానని జిల్లా కలెక్టర్ కార్మికులకు హామీ ఇచ్చి సమ్మె విరమింప చేశారు అన్నారు. కానీ ఇప్పటివరకు జీతా బత్యాలు ఇవ్వలేదన్నారు దసరా పండగ పూట కూడా కార్మికుల పస్తులు ఉండే పరిస్థితి ఏర్పడింది అన్నారు గత నెల 29 తేదీ నుండి కార్మికుల సమ్మె విరమించారు ఇప్పటికైనా కలెక్టర్ స్పందించి కార్మికులకు రావలసిన జీతభత్యాలను ఇప్పించి కారుముకుల కుటుంబాల్లో దసరా పండగ సంబరాలు జరుపుకునేలా కలెక్టర్ చూడాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో శర్మాస్ జయపాల్ రెడ్డి నాగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు

# ఉచిత సామూహిక వివాహాలకు దరఖాస్తులు ఆహ్వానం



హిందూపురం మేజర్ న్యూస్: స్థానిక పట్టణంలోని సాయి సదన్ - పాండురంగ నగర్ లో వున్న శ్రీ సత్యసాయి సేవా సమితి సభ్యుల ఆధ్వర్యంలో ఉచిత సామూహిక వివాహాలు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.ఉచిత సామూహిక వివాహాలకు దరఖాస్తులు శ్రీ సత్య సాయి బాబా 99 వ జన్మదినోత్సవ వేడుకలలో భాగంగా వారి దివ్య ఆశీస్సులతో నవంబర్ 17 న ఆదివారం జరుపబోవు ఉచిత సామూహిక వివాహ మహెూత్సవములకు ఆసక్తి ఉన్న జంటలు పైన వున్న చిరునామాకు నేరుగా దరఖాస్తులు చేసుకోవాలని కోరారు. ఇంకా పూర్తి సమాచారం కావలసిన వారు తమ సాయి సదన్ లో సంప్రదించ వచ్చని తెలిపారు.

# వైభవంగా నవరాత్రులు



పామిడి, మేజర్ న్యూస్ : పట్టణంలోని కన్యకా పరమేశ్వరి ఆలయం, అంబా భవాని ఆలయం, గజరాంపల్లి సుంకుల్మ ఆలయాలలో దేవి శరన్నవ రాత్రులు వైభవంగా కొనసాగుతున్నాయి. సోమవారం కన్యకా పరమేశ్వరి ఆలయంలో అమ్మ వారు అన్నపూర్ణదేవిగా, అంబా భవాణి, గజరాంపల్లి సుంకులమ్మ ఆలయాలలో అమ్మవార్లు మహాచండీదేవి ప్రత్యేక అలంకరణలో దర్శనమిచారు. భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. తీర్థ ప్రసాదాలు పంచిపెట్టారు.

# తారురోడ్డు నిర్మాణానికి ఎమ్మెల్యే భూమిపూజ



**తనకల్లు, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని గేమే నాయక్ తాండ పంచాయతీగద్దల బండతాండ నుంచి కందుకూరు క్రాస్ రోడ్డు వరకు తారు రోడ్డు నిర్మాణానికి సోమ వారం కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ రిబ్బన్ కట్ చేసి, భూమి పూజ చేసి జెసిబి సహాయం తో పనులు ప్రారంభిం చారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడి 100 రోజుల లోని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయు డు, పంచాయతీరాజ్ మంత్రి పవన్ కళ్యాణ్ సహకారంతో ఉపాధి హామీ పథకం కింద రాష్ట్రానికి 100 కోట్లు నిధులు తెచ్చారని అందులో మండలానికి మూడు కోట్లు వంతున ఏర్పాటు చేసి గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికై కృషి చేస్తున్నటువంటి ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయుడుకి, పంచాయతీరాజ్ మంత్రి పవన్ కళ్యాణ్ కి, సహకరించిన బిజెపి నాయకులకు ధన్యవాదాలు తెలి పారు. మండలంలో మొట్టమొదటిగా ఈ నిధులతో రెండు కోట్ల అరవై లక్షలతో తారు రోడ్డు నిర్మాణం చేపట్టడం సంతోషకర విషయం అన్నారు. ఈ తార రోడ్డు పనులు 76 లక్షలతో చేపట్టడం జరుగుతుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఇంకా మండలానికి కూటమి నాయకుల సహకారంతో ముందు ముందు ప్రత్యేక నిధులు తెచ్చి అభి వృద్ధికి కృషి చేస్తాన న్నారు. ఈ మండలం లో ఎస్సీ, ఎస్టీ కాలనీలలో మౌలిక వసతులతో పాటు అభివృద్ధికి, వారి బాగోగులను గురించి ఆలోచించే నాయకు డు మన ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. సుదీర్ఘకాలం మన నియోజకవర్గంలో ప్రతిపక్ష నాయకులు గా ఎన్నో సవాళ్లు ఎదుర్కొన్నామని వాటిని అధిగమించి పోరాటం చేసిన ప్రతి కార్యకర్త కు అందుబా టులో ఉంటూ ప్రజ శ్రేయస్కు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ రెడ్డి శేఖర్ రెడ్డి, మాజీ కన్వీనర్ శంకర్ నాయుడు, సర్పంచ్ కాంతమ్మ, ఎస్సీ సెల్ నాయకులు శంకర్ నాయక్ శ్రీరాములు నాయక్ ఉత్తన్న నాయక్, తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# జిల్లాలో పోలీసుల విస్తృత దాడులు

**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** జిల్లా ఎస్పీ పి.జగదీష్ ఆదేశాలతో పోలీసులు జిల్లాలో పలు కార్యక్రమాలు చేపట్టడంతో పాటు హత్య కేసులో పురోగతి సాధించారు. రాయదుర్గం పోలీసులు వారం రోజుల కిందట జరిగిన కొల్లప్ప హత్య కేసులో పవన్ కుమార్, మధుసూదన్ లను అరెస్టు చేశారు. కళ్యాణదుర్గం డీఎస్పీ రవికుమార్, రాయదుర్గం యు.పి.ఎస్ సి.ఐ జయనాయక్ లు ఈరోజు రాయదుర్గంలో మీడియాకు వివరాలు వెల్లడించారు. అనంతపురం ఒన్ టౌన్ సి.ఐ రాజేంద్రనాథ్ యాదవ్ ఆధ్వర్యంలో పోలీసులు మట్కాపై దాడులు నిర్వహించి ఏడుగురు మట్కా బీటర్లను అరెస్టు చేశారు. వీరి నుండీ రూ. 70,450/- నగదు స్వాధీనం చేసుకున్నారు. గుత్తి సి.ఐ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో పోలీసులు ముగ్గురు జూదరు లను అరెస్టు చేసి రూ. 18,500/- నగదు స్వాధీనం చేసుకున్నారు. అనంతపురం 2 టౌన్ పరిధిలోని టీ కేఫ్స్ పై సి.ఐ శ్రీకాంత్ ఆధ్వర్యంలో పోలీసులు రైడ్ చేసి ఆన్లైన్ లో గేమింగ్ ఆడుతున్న యువత , మైనర్ లకు కౌన్సిలింగ్ ఇచ్చారు. అంతేకాకుం డా....



జిల్లా వ్యాప్తంగా సి.ఐ లు, ఎస్సై ల ఆధ్వర్యంలో పోలీసులు హెల్మెట్/ సీటు బెల్టు ధరించని వారిపై, త్రిబుల్ డ్రైవింగ్, ఓవర్ లోడింగ్, డ్రంకన్ డ్రైవింగ్, తదితర రోడ్డు భద్రతా ఉల్లంఘనదారులపై మోటారు వాహనాల చట్ట ప్రకారంగా చర్యలు చేపట్టి ఫైన్స్ వేశారు. ఓపెన్ డ్రింకింగ్ పై చర్యలు తీసుకున్నారు.

# మహాలక్ష్మి దేవి గా దర్శనమిచ్చిన లేపాక్షి దుర్గాదేవి అమ్మవారు



హిందూపురం మేజర్ న్యూస్:- ప్రసిద్ధి చెందిన లేపాక్షి మండలంలోని దుర్గా వీరభద్ర స్వామి ఆలయంలో విజయదశమి పురస్కరించుకొని శరన్నవరాత్రులలో భాగంగా ఐదవ రోజు దుర్గాదేవి అమ్మ వారు మహాలక్ష్మి దేవి అలంకరణ లో ప్రత్యేక పూలతో అలంకరించి పూజ కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. ఆలయ కమిటీ చైర్మన్ కరణం రమానందన్ ఆధ్వర్యంలో ఆలయ సందర్శనకు విచ్చేసిన భక్తులకు అన్నసమర్పణ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది.ఈ అన్నదాన కార్యక్రమం ఆలయం వద్ద ఆయన మిత్రమండలి సభ్యులు దగ్గర ఉండి భక్తులకు అనుకూలంగా ప్రసాదాలు, త్రాగునీరు అందచే యడం తో పర్యాటకులు భక్తులు ఆనందం వ్యక్తం చేశారు. అదే విధంగా సోమవారం దుర్గాదేవి అమ్మ కు చేసిన మహాలక్ష్మీ దేవి అలంకరణ చూసి ఆలయ సందర్శనకు విచ్చేసిన భక్తులు కృతజ్ఞతలు తెలియజేశారు.

# ఆలయ నిర్మాణానికి విరాళం



కదిరి, మేజర్ న్యూస్: కదిరి రూరల్ మండల పరిధిలోని చెగ్లోపల్లిలో నూతనంగా నిర్మిస్తున్న చౌడేశ్వరి అమ్మవారి ఆలయ నిర్మాణం కోసం తెలుగు యువత నాయకులు చిన్ననాయుడు 20000 విరా ళము గ్రామస్తులు అందజేశా రు. ఆలయ నిర్మాణానికి టన వంతుగా విరాళం అందించి నట్లే తెలిపారు. విరాళ మందచేసిన చిన్ననాయుడుకు గ్రామస్తులు ఆలయ నిర్వాహకులు అభి నందనలు తెలియ జేశారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు పాల్గొన్నారు.

# కమిషనర్ గా బాధ్యతలు స్వీకరించిన ప్రమోద్ కుమార్

ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ : ధర్మవరం మున్సిపల్ కమిషనర్ గా ప్రమోద్ కుమార్ సోమవారం రాత్రి 7 గంటలకు పదవి బాధ్యతను స్వీకరించారు. గతంలో ఉన్న మల్లికార్జున పొద్దుటూరుకు బదిలీ కావడం జరిగింది. వారి స్థానంలో జమ్మలమడుగు కమిషనర్ ప్రమోద్ కుమార్ ను నియమిస్తూ ప్రభుత్వం ఆదివారం ఉత్తర్వులను జారీ చేసింది. ప్రమోద్ కుమార్ మాట్లాడుతూ ధర్మవరం మున్సి పల్ అభివృద్ధికి తనవంతుగా కృషిచేసి, అభివృద్ధి బాటలో నడుపుతారని, ప్రజల సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానని తెలిపారు. తదుపరి మున్సిపల్ సిబ్బంది నూతన కమిషనర్ కు శుభాకాంక్షలు తెలియజేశారు.



# బాధిత కుటుంబానికి అండగా ఉంటాం

## – టిడిపి ఇన్చార్జ్ పరిటాల శ్రీరామ్

ముదిగుబ్బ,మేజర్ న్యూస్ : మండల పరిధిలోని సంకేపల్లి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకుడు భాస్కర్ నాయుడు అనా రోగ్యంతో ఆదివారం మృతి చెందారు. సోమవారం ధర్మవరం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ పరిటాల శ్రీరామ్ మృతుడికి నివాళు లర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించారు. కుటుంబానికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. సంకేపల్లి చెందిన భాస్కర్ నాయుడు వ్యవసాయ ఆధారంగా జీవనం సాగించే వాళ్ళని ఆదివారం తీవ్ర అనారోగ్యానికి గురికాగా బెంగళూ రులో చికిత్స పొందు తూ మృతి చెందడం జరిగిందన్నారు. తెలుగుదేశం పార్టీపై ఉన్న అభిమానంతో పార్టీ అభివృద్ధికి ఎంతో కృషి చేశారని క్రమశిక్షణ కలిగిన నాయకుడిగా గుర్తింపు పొందారని అటువంటి వ్యక్తిని కోల్పోవడం బాధాకరమన్నారు. ఈ సందర్భంగా భాస్కర్ నాయుడు మృతదే హం పై పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటిం చారు. ఈ



కార్యక్ర మంలో టిడిపి మండ ల కన్వీనర్ ప్రభాకర్ నాయుడు, రాష్ట్ర రైతు సంఘం కార్య దర్శి రమేష్ బాబు, క్లస్టర్ ఇంచార్జ్ మనోహర్, సంకేపల్లి మాజీ సర్పంచ్ రమేష్, రంగయ్య, సుధాకర్ పాల్గొన్నారు

# మల్లాపల్లి చెరువుకు గండి : పట్టించుకోని ఇరిగేషన్ అధికారులు

గోరంట్ల, మేజర్ న్యూస్ : గోరంట్ల మండలంలోని మల్లాపల్లి చెరువుకు గండిపడడంతో నీరు వృధాగా వెళుతోంది. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు పాలసముద్రం, కాటేపల్లి, దేవుల చెరువు, రాగి మాకులపల్లి చెరువులు నిండి మరువలు పారుతుండడంతో ఆ నీరంతా మల్లాపల్లి చెరువుకు చేరుతోంది. దీంతో మల్లాపల్లి చెరువు పూర్తిగా నిండి తూము వద్ద పెద్ద గండి పడటంతో మీరు వృధాగా వెళుతుందని వెంటనే తెలుగుదేశం పార్టీ మైనార్టీ నాయకులు మహమ్మద్ తో పాటు ఫిరోజ్ భాష,సర్పంచ్ శివానంద తదితరులు ఇరిగేషన్ అధికారులకు సమాచారం ఇచ్చిన సంబంధిత అధికారులుపట్టించుకోకపోవడంతో వెంటనే తహసిల్దార్ మారుతికు సమాచారం అందించారు. దీంతో తహసిల్దార్ మల్లాపల్లి చెరువు వద్దకు వెళ్లి సంచులను తెప్పించి, ఇసుక మూటలను వేయించి,తాత్కాలిక చర్యలు చేపట్టారు. అలాగే ఇరిగేషన్ అధికారుల ద్వారా పూర్తిస్థాయిలో గండిని పూడ్చి నీటిని కాపాడుతామని తూము వద్ద చెరువు కట్ట తెగిపోకుండా భద్రతా చర్యలు చేపడతామని తహసిల్దార్ రైతులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రైతులు పాల్గొన్నారు.



# కోతకు గురైన ప్రధాన రహదారి మరమ్మతులు పరిశీలించిన డిప్యూటీ కలెక్టర్ బి. వినూత్న



హీరేహాళ్ మేజర్ న్యూస్ :డి. హీరేహాళ్ మండలం లోని కాదలూరు – దొడగట్ట గ్రామాల మధ్య ఇటీవలే వర్షానికి కోతకు గురైన ప్రధాన రహదారిని ట్రైనింగ్ డిప్యూటీ కలెక్టర్ బి. వినూత్న పరిశీలించారు. అనంతరం దొడగట్టకు సమీపంలో ఉన్న కల్వర్టును పరిశీలించారు. ఈ నేపథ్యంలో రెండు గ్రామాల అంతరాయాలు లేకుండా చేయాలని, తెదేపా సీనియర్ నాయకుడు మండల క్లస్టర్ ఇంచార్జ్ కాదలూరు మోహన్ రెడ్డి, డిప్యూటీ కలెక్టర్కు సమస్యలు విన్నవించారు. దీంతో ట్రైనింగ్ డిప్యూట్ కలెక్టర్ మరమ్మత్తుల త్వరలోనే చేపడుతామని స్థానిక నాయకులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ మాజీ వైస్ చైర్మన్ దొడగట్టు రామాంజనేయులు, వీఆర్వో రఘు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# సొంత గూటికి చేరిన వైసిపి కౌన్సిలర్లు

హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ : తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత వైసిపి కౌన్సిలర్లు ఎమ్మెల్యే బాలకృష్ణ సమక్షంలో టిడిపిలో చేరారు. తమ పార్టీనీ వీడి తెలుగుదేశం పార్టీ లో చేరిన పలువురు వైసిపి కౌన్సిలర్లు వైసిపి నియోజకవర్గ ఇన్చార్జ్ టీఎన్ దీపిక వేణు రెడ్డి సమక్షంలో సోమవారం కౌన్సిలర్లు రహమత్ బీ, నాగమణి, మల్లిఖార్జున, పరుశరాం మరల తమ సొంత గూటికి చేరారు.



# రాగానిపల్లిలో నూతన శివాలయం ప్రారంభోత్సవం

## – పూజా కార్యక్రమంలో పాల్గొన్న భక్తులు

నల్లమాడ, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని రాగానిపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన శివాలయం ను ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని సోమవారం అంగరంగ వైభవంగా వేద పండితులు గ్రామస్తుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. గణ పతి సమేత ఉమా మహేశ్వర స్వామి విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమం నిర్వహించారు. అశేష భక్త జనసందోహం మధ్య మంగళ వాయిద్యాలు, మంత్రోచ్చా రణతో.. యాగం నిర్వహించి గర్భగుడి గోపురంపై కళస ధారణ చేసి గర్భగుడిలో గణపతి సమేత ఉమామహేశ్వర స్వామి విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమం భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి వివిధ ప్రాంతాల నుంచి మండల చుట్టుపక్కల గ్రామాలనుండి అశేష భక్తి జనావళి హాజరై కార్యక్రమంలో పాల్గొని విజయ వంతం చేశారు. అనంతరం భక్తులకు తీర్థ,ప్రసాదాల నందించి ఉచిత అన్నదాన కార్యక్రమాన్ని సౌకర్యాలను ఏర్పాటు చేశారు. పూజల్లో పాల్గొన్న భక్తులకు తీర్థప్రసాదాల తో పాటు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు భక్తులు ప్రజలు పాల్గొన్నారు.



# అధికారులకు అభినందనలు

పామిడి, మేజర్ న్యూస్: పదవీ బాధ్యతలు స్వీకరించిన ఎంపీడీఓ తేజోష్ణ, ఈఓఆర్డీ రాజేంద్ర కృష్ణ కుమార్ ను తెలుగు తమ్ముళ్లు అభినందించారు. మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సోమవారం వారిని మర్యాద పూర్వకంగా కలిశారు. పూలమాలలు వేసి స్వాగతించారు. మండలాన్ని అభివృద్ధిపథంలో నడిపించాలని కోరారు. ప్రజా ప్రతినిధులు, ప్రజలు సహకారంతో తప్పకుండా మండల అభివృద్ధిని తోడ్పా టునందిస్తామని అధికారులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గుత్తి మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ ప్రభాకర్ చౌదరి, తెలుగు రైతు రాష్ట్ర కార్యదర్శి బొల్లు శ్రీనివా సరెడ్డి, మాజీ ఎంపీటీసీ జింకల సంజీవకుమార్, మాజీ సర్పంచు విజయభాస్కర్ నాయుడు, టీడీపీ నాయకులు నారాయణస్వామి, లక్ష్మన్న, హరి తదితరులు పాల్గొన్నారు.



# శాకాంబరిగా దుర్గామాత దర్శనం

బత్తలపల్లి మేజర్ న్యూస్: దుర్గామాత అమ్మవారు శాకంబరీగా భక్తులకు దర్శన మిచ్చారు. సోమవారం ఉదయం పురోహి తులు అమ్మవారికి ప్రత్యేకంగా కుంకు మార్చన, అభిషేకాలు చేసి, శాకాంబరిగా అలంకరించారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాధన అందించారు.



## దుర్గమ్మను దర్శించుకున్న ప్రముఖులు

బత్తలపల్లి లోని దుర్గామాత కమిటీ సభ్యులు ఏర్పాటు చేసిన అమ్మవారిని హైదరాబాద్ వాస్తవ్యులు ప్రముఖ పారిశ్రామికవేత్త రామినేని సందీప్, ప్రముఖ యాంకర్ గీతా చౌదరి, మాజీ ఎంపీపీ జక్కంపూటి సత్యనారాయణలు అమ్మవారిని దర్శించుకున్నారు. వారికి ఆ ఉత్సవ కమిటీ సభ్యులు అనంతపురం రోడ్డు నుంచి ఊరేగింపుగా తీసుకొచ్చి, ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం పురోహితులు వారి పేరు మీద అర్చన చేశారు. వచ్చినవారు అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జక్కంపూడి సత్యనారాయణ, ఉత్సవ కమిటీ సభ్యులు జొన్నలగడ్డ రంగానాయుడు, తాళ్లూరు సతీష్, జాంపుల అజయ్, కమిటీ సభ్యులు పాల్గొన్నారు

# చౌకధాన్యం డిపో ప్రారంభోత్సవం



గోరంట్ల, మేజర్ న్యూస్ : గోరంట్ల మండలం పాలసముద్రం పంచాయతీ కేంద్రంలో చౌకదాన్యపు డిపో నెంబర్ 26 సజ్మా ఇర్షాద్ డీలర్ ప్రారంభోత్సవంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ కార్యక్రంమలో రాష్ట్ర వాల్మీకి బోయ సాధికారత సమితి స్టేట్ మెంబంర్ బెల్లాల చెరువు చంద్ర, బాలకృష్ణ చౌదరి, గోల్డ్ షాప్ నిమ్మల శ్రీధర్, మాజీ సర్పంచ్ నరేశ్, నిడిమామిడప్ప మనోహర్, మూర్తి, మాజీ కన్వీనర్ సుబ్రహ్మణ్యం, గంగాధర్, కె జయచంద్ర రెడ్డి, బ్యాంక్ నాగరాజు, ఆంజినప్ప, వెంకటరమణ, ఫీల్డ్ అసిస్టెంట్ ఆంజి, పరమేశ్‌నాయక్, బాలు, నరసింహప్ప, రాగిమేకులపల్లి శ్రీరాములు, బాలప్పగ గారి శ్రీరాములు, రామాంజి, అక్లనాయక్, కాటేపల్లి ఆంజి, రామస్వామి నాయక్, అనిమేటర్ రామాంజి, నరసింహ, ఇల్లూరు, శంకర్, ఉదయ్, మల్లి, లెజండ్, సీన, షామీర్, అశోక్, రాజు, తిప్పన్న, జశ్వంత్, తదితరులు పాల్గొన్నారు.

# అకాల వర్షంతో రైతన్నలకు అపార నష్టం

## ఆరు ఎకరాలలో నేలకొరిగిన మునగ పంట

శింగనమల,మేజర్ న్యూస్ :అనంతపురం జిల్లా శింగనమల మండలంలో అకాల వర్షం కారణంగా పలు పంటలను సాగు చేసిన రైతన్నలు తమ పంటలను నష్టపోవడం జరిగింది. మండల పరిధిలోని నాగులగుడ్డం గ్రామంలో కురిసిన గాలి, వానకు కౌలు రైతు మక్బుల్ భాష ఆరు ఎకరాల్లో సాగుచేసిన మునగ పంట నేలకొరిగింది. ఈ అకాల వర్షంతో రైతుకు 3 లక్షల రూపాయలు దాకా పెట్టుబడి నష్టం వచ్చినట్లు కౌలు రైతు ఆవేదన వ్యక్తం చేశారు. ఉద్యాన శాఖ అధికారులు తన తోట సందర్శించి తనకు న్యాయం చేయాలని వేడుకుంటున్నారు.



# ఆమిదాల గొంది గ్రామంలో తీవ్ర తాగునీటి ఎద్దడి

## – ట్యాంకర్ల ద్వారా అరకొరగా తాగునీటి సరఫరా



మడకశిర, మేజర్ న్యూస్: ప్రస్తుత వర్షాకాలంలో ఆశించిన మేరకు వర్షాలు పడకపోవడంతో అరకొరగా పడిన వర్షాలకు తాగునీటి ఎద్దడి ఎండాకాలం రాకముందే ప్రారంభమైంది. మండల పరిధిలోని ఆమిదాల గొంది గ్రామంలో తాగునీళ్లు లేక ప్రజలు తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారు. నీటి ఎద్దడితో ట్యాంకర్ల ద్వారా అరకోరగా తాగునీటిని సరఫరా చేయడంతో తాగునీటి సమస్య ఎదురైందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. వర్షాకాలంలో పరిస్థితి ఈ విధంగా ఉందంటే వచ్చే వేసవి కాలంలో మరింత నీటి ఎద్దడి తప్పదని స్థానిక ప్రజలు చర్చించుకుంటున్నారు. సంబంధిత అధికారులు వెంటనే స్పందించి ,గ్రామంలో కొత్త బోరుబావులు తవ్వించి, తాగునీటి సమస్య ను పూర్తిగా పరిష్కరించాల్సిందిగా అధికారులను స్థానిక మహిళలు, ప్రజలు కోరారు.

# వీరబ్రహ్మేంద్ర స్వామి గుడి వద్ద అన్నదానం



పుట్లూరు,మేజర్ న్యూస్ :పుట్లూరు మండల కేంద్రంలోని శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి గుడి వద్ద 51 వ సోమవారం అన్నదాన కార్యక్రమం నిర్వహించినట్లు బిజేపి నాయకులు, దాతలు తెలియజేశారు.మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయ సమీపంలోని శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి గుడి వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహించడం ఎంతో సంతోషకరమని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో దాతలు ఓబులేసు,హరినాథ్ రెడ్డి, వెంకట రామయ్య రెడ్డి,భారతీయ జనతా పార్టీ అసెంబ్లీ కో కన్వీనర్ కుందు శ్రీనివాసుల రెడ్డి పాల్గొన్నారు.

# పేద విద్యార్థులకు అండగా నిలుస్తున్న డాక్టర్ ముక్తియార్ భాష



తనకల్లు, మేజర్ న్యూస్ : మండలంలో ఎంతో మంది నిరుపేద విద్యార్థులకు అవసరమైన టువంటి విద్యా సదుపాయాలు కల్పిస్తున్న వ్యక్తి డాక్టర్ ముక్తీ యార్ భాష అని మండల ప్రజలు పేర్కొంటున్నారు. ముఖ్యంగా మండల పరిధిలోనిరత్నేనాయక్ తండాకు చెందిన శంకర్ నాయక్ కుమార్తె బీటెక్ చదువుతున్న విద్యార్థికి ల్యాప్ టాప్ అవసరం కావడంతో కొనే స్థోమత లేక డాక్టర్ ముక్తీయార్ భాషా దృష్టికి తీసుకెళ్లగా ఆయన వెంటనే స్పందించి రూ.1.5 లక్ష విలువ చేసి ల్యాప్ టాప్ ను డాక్టర్ ముక్తీయార్ భాష అందివ్వడం తోపాటు, ఫీజు, విద్యా సదుపా యాలకు కలిపి 2 లక్షల 88వేల రూపాయలు ఆర్థిక సహాయం అందిం చారు. అడిగిన వెంటనే సహాయ సహకారా లు అందించిన డాక్టర్ ముక్తీయార్ భాషా కి విద్యార్థితోపాటు వారి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

# మద్యం షాపుల లాటరీ విధానంపై కలెక్టర్ స్పష్టత ఇవ్వాలి..

## – మడకశిర నియోజకవర్గ దళిత నాయకుల డిమాండ్



హిందూపురం మేజర్ న్యూస్: రాష్ట్ర ప్రభుత్వం మద్యం షాపుల విషయమై ఈ నెల 11వ తేదీన లాటరీ తీసే విధానం పై పలు అనుమాలున్నాయని దీనిపై జిల్లా కలెక్టర్ స్పష్టత ఇవ్వాలని మడకశిర నియోజకవర్గ దళిత నాయకులు బి హెచ్ రాయుడు, గుడిబండ మాజీ ఎంపీపీ యల్ కె నరసింహులు తదితరులు డిమాండ్ చేశారు. ఈ మేరకు వారు హిందూపూర్ ప్రెస్ క్లబ్ లో సోమవారం ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అధికార తెలుగుదేశం పార్టీ నాయకులు కొందరు లాటరీ లో తమకు అనుకూలమైన వారికీ వచ్చే విదంగా అల్రెడీ తమ ఆదినాయకత్వం సెట్ చేసి పెట్టిందని తమ పేర్ల వద్ద ఆయాస్కంతం ఫిక్స్ చేపిస్తామని మేము చెప్పినవరికే వస్తుందని బహిరంగంగా చెప్పుకొనితిరుగుతున్నారని ఏ ధైర్యంతో అలా చెప్పుకొంటున్నారోనని అందుకే పారదర్శకత కోసం జిల్లా కలెక్టర్, ఎక్సైజ్ కమిషనర్ స్పష్టత ఇవ్వాలని కోరారు. అదేవిధంగా ఎక్కువ దరఖాస్తులు రాకుండా ప్రభుత్వ ఆధాయానికి గండి కొట్టే విదంగా వ్యవహరిస్తున్న ఇటువంటి సంఘటనలపై ముఖ్యమంత్రి చంద్రబాబు, ఎక్ససిజ్ శాఖ మంత్రి స్పందించాలని డిమాండ్ చేశారు.

# తుమ్మల కొండ వెంకటేశ్వర స్వామి ఆలయంలో విగ్రహాలు చోరీ

## – ఇద్దరు అరెస్టు – విగ్రహాలు స్వాధీనం

అమడగూరు, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని తుమ్మల కొండ పై వెలసిన శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయంలో శ్రీ వేంకటేశ్వర స్వామి పంచలోహ విగ్రహం, పద్మావతి అమ్మవారి పంచలోహ విగ్రహం, వెండి గొడుగు ఒకటి, వెండి ముఖ కవచం దొంగలు చోరీకి పాల్పడ్డారు. శ్రీ సత్యసాయి జిల్లా ఎస్పి ఆదేశాల మేరకు, పుట్టపర్తి డి.ఎస్.పి ఉత్తర్వుల మేరకు పుట్టపర్తి పట్టణ సి.ఐ సమాచారంతో మేరకు ఎస్సై వెంకట నారాయణ సిబ్బంది సోమవారం వెంకట నారాయణపల్లి క్రాస్ వద్ద వాహనాలు తనిఖీ చేస్తుండగా పుట్టపర్తి మండలం కొత్త నిడుమామిడి గ్రామానికి చెందిన నగిరిగిరి గంగ రాజు, ఓడిచెరువు మండలం మామిళ్ళకుంట్లపల్లి గ్రామానికి చెందిన నాగరాజు లు నుంచి చోరీకి కాబడిన విగ్రహాలను స్వాధీనం చేసుకుని , కేసు నమోదు చేసిరిమాండ్ నిమిత్తం కదిరి కోర్టుకు హాజరు



పరిచినట్లు ఎస్ఐ వెంకటనా రాయణ తెలిపారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ సూర్యనారాయణ, సిబ్బంది విజయ భాస్కర్, తాజ్ తదితరులు పాల్గొన్నారు.

# వన్యప్రాణుల సంరక్షణపై అవగాహన సదస్సు

పుట్టపర్తి రూరల్ మేజర్ న్యూస్ : అటవీ ప్రాంతంలో నివాసముంటున్న వన్యప్రాణులను సంరక్షించాల్సిన బాధ్యత



మనందరిపై ఉందని శ్రీ సత్యసాయి జిల్లా అటవీ శాఖ బుకపట్నం రేంజ్ సెక్షన్ ఆఫీసర్ చంద్రనాయక్ పేర్కొన్నారు. మండల పరిధిలోని జగరాజుపల్లి విజ్ఞాన్ నర్సింగ్ కళాశాల నందు సోమవారం బుక్కపట్నం అటవీశాఖ సిబ్బంది ఆధ్వర్యంలో వన్యప్రాణి సంరక్షణ పై అవగాహన సదస్సు నిర్వహించారు. వన్యప్రాణుల వారోత్సవాల్లో భాగంగా అక్టోబర్ 2 నుండి 8వ తేదీ వరకు జిల్లాలోని వివిధ ప్రాంతాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు.ఇందులో భాగంగా శనివారం వెంకట్ గారి పల్లి విజ్ఞాన్ నర్సింగ్ కళాశాలలో విద్యార్థులకు వన్యప్రాణుల సంరక్షణ పై అవగాహన కల్పించారు. వన్య ప్రాణుల సంరక్షణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, వన్యప్రాణాలు గ్రామాల్లోకి వస్తే, గ్రామస్తులు, వేటగాళ్లు బారిన పడకుండా వాటిని రక్షించాలని వాటికి ఎలాంటి హాని కలగకుండా తిరిగి అటవీక ప్రాంతంలోకి పంపాలని లేకపోతే అటవీశాఖ సిబ్బందికి సమాచారం ఇవ్వాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ వి చంద్రనాయక్, ఫారెస్ట్ బీట్ ఆఫీసర్లు గంగాద్రి చిన్నప్పయ్య, కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా దసరా శరన్నవరాత్రులు



హిందూపురం మేజర్ న్యూస్: మున్సిపల్ పరిధిలోని అంబేద్కర్ నగర్ లో వెలిసిన దొండమ్మ దేవాలయంలో దసరా శరన్నవరాత్రుల పూజలు అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా సోమవారం ఐదవ రోజు వేదమంత్రాలతో దొండమ్మ దేవి అమ్మవారికి అభిషేకాలు అర్చనలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. శరన్నవరాత్రుల పూజలు5 రోజు సోమవారం దొండమ్మ దేవిని అన్నపూర్ణాదేవి గా అలంకరణ గావించి భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు.ఈ కార్యక్రమంలో పలువురు భక్తాదులు పాల్గొని అమ్మవారికి పూజలు గావించి తమ భక్తిని చాటుకున్నారు.ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తాదులకు తీర్థప్రసాదాలు అందజేశారు.

# అల్లుగుండు సర్పంచ్ రాజీనామా

## –రాజీనామా పత్రాన్ని డిపిఓకు అందజేసిన సర్పంచ్



నల్లచెరువు, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని అల్లుగుండు గ్రామ పంచాయతీ సర్పంచ్ బీబీజాన్ తన రాజీనామా పత్రాన్ని డిపిఓకి అందజేశారు. రాజీనామా కు గల కారణాలు తెలియాల్సి ఉంది. రాజీనామా పై ఉన్నతాధికారులను వివరణ కోరగా పూర్తి స్థాయిలో విచారణ జరిపి సమాచారం అందజేస్తామని వారు తెలిపారు.

# ఎంపీడీఓగా రఘునాథ గుప్త బాధ్యతలు స్వీకరణ



నల్లచెరువు, మేజర్ న్యూస్ : మండల నూతన ఎంపీడీఓగా రఘునాథ్ గుప్తా సోమవారం బాధ్యతలు స్వీకరిం చారు. మండల వ్యాప్తంగా ఎటువంటి సమస్యలున్న తమ దృష్టికి తీసుకురావాలని, సమస్య పరిష్కారంకు కృషి చేస్తామన్నారు. నూతన ఎంపీడీఓ ఎంపీపీ రమణా రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛ అందించారు. నూతనం గా బాధ్యతలు స్వీకరించిన అధికారులుకు ఎంపీపీ కృతజ్ఞతలు తెలిపారు. వైస్ ఎంపీపీ నారాయణస్వామి, అధికారులు పాల్గొన్నారు.

### ఎంపీడీవోను కలిసిన టిడిపి నాయకులు

మండల నూతన ఎంపీడీవో గా బాధ్య తలు స్వీకరించిన రఘునాథ్ గుప్తాను మాజీ మండల కన్వీ నర్ దాదెం వెంకటశివారెడ్డి మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. సీనియర్ కార్యకర్త నాగిరెడ్డి, బూచిపల్లి నరసింహారెడ్డి వారి వెంట ఉన్నారు.

# ఉపాధి హామీలో అవకతవకలకు పాల్పడితే కఠిన చర్యలు : ఎంపీడీవో

## – కదిరి బత్తలపల్లి ఏరియాలో ఉపాధి పనుల పరిశీలన

కదిరి, మేజర్ న్యూస్:జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం లో అవకతవకలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని ఉపాధి హామీ సిబ్బందిని ఎంపిడిఓ పోలప్ప గట్టిగా హెచ్చరించారు. సోమవారం కదిరి రూరల్ మండలంలోని కదిరి బత్తలపల్లి ఏరియాలో ఉపాధి పనులను సిబ్బందితో కలిసి ఎంపీడీవో పరిశీలించారు. ఉపాధి కూలీలు కల్పి స్తున్న సౌక ర్యాలపై ఆరా తీసి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సందర్భంగా అని కూలీలకు సంబంధించిన మాస్టర్లను ఎంపీడీవో పరిశీలించారు. అలాగే రూరల్ మండలంలోని కదిరి బ్రాహ్మణపల్లి గ్రామంలో మహిళా రైతు లక్ష్మీదేవి పొలంలో సాగి చేసిన మామిడి మొక్కల పెంపకం, గుంతల తవ్వకం పనిని ఎంపీడీవో పరిశీలించా రు. పనుల వద్ద కూలీలకు సంబం ధించి పలు జాగ్రత్తలు తెలియజేశారు. ఎంపీడీవో వెంట ఉపాధి హామీ సిబ్బంది పాల్గొన్నారు.



# ప్రజా సమస్యలు సత్వరమే పరిష్కరించాలి : ఎస్పీ వి.రత్న

**పుట్టపర్తి క్రైమ్, మేజర్ న్యూస్ :** ప్రజా సమస్యల" ప్రజా వేదికలో" వచ్చే సమస్యలను సత్వరమే పరిష్కారం చూపాలని సంబంధిత పోలీస్ అధికారులకు జిల్లా ఎస్పీ వి రత్న ఐపీఎస్ ఆదేశించారు. జిల్లా పోలీస్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో సోమవారం "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" నిర్వహించారు. జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ఫిర్యాదు దారుల నుండి వచ్చిన 32 అర్జీలను స్వీకరించారు. అర్జీదారులతో ఎస్పీ ముఖాముఖి మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.వారి ఫిర్యాదులను క్షుణ్ణంగా పరిశీలించారు. కుటుంబ కలహాలు, సైబర్ మోసాలు,భూ-ఆస్థి వివాదాలు, ఆన్లైన్ మోసాలు, గొడవలు ఇతర సమస్యలపై ఫిర్యాదుదారులు స్వేచ్ఛగా విన్నవించుకున్నారు. వారి సమస్యలపై జిల్లా ఎస్పీ సంబంధిత పోలీసు అధికారులతో స్వయంగా ఫోన్లో మాట్లాడి ఫిర్యాదు అంశాలను పరిశీలించి, వాటి పూర్వాపరాలను విచారణ చేసి, ఫిర్యాదు అంశాలు వాస్తవాలైనట్లయితే చట్ట పరిధిలో తక్షణ చర్యలు తీసుకొని న్యాయం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మొత్తం 32 ఫిర్యాదులు అందాయి. ప్రతీ సోమవారం జరిగే "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమంను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రజలు వారి సమస్యలు స్వేచ్ఛగా విన్నవించుకోవచ్చునని, వాటిపై చట్టపరిధిలో విచారణ జరిపి నిర్ణిత గడువులోపు పరిష్కరిస్తామని జిల్లా ఎస్పీ వి.రత్న ఐపీఎస్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్పీతో పాటు, మహిళా డి.ఎస్.పి శ్రీనివాసరావు, లీగల్ అడ్వైజర్ సాయినాథ్ రెడ్డి, ఎస్బి సిఐ బాలసుబ్ర హ్మణ్యం రెడ్డి, ఎస్బి ఎస్ఐ ప్రదీప్ కుమార్ సిబ్బంది పాల్గొన్నారు.




# పారదర్శకంగా కారుణ్య నియామకాలు చేపట్టాలి

**- జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి**

అనంతపురం మేజర్ న్యూస్ : కారుణ్య నియామకాలు పారదర్శకంగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ ఆదేశించారు. సోమవారం అనంతపురం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో కారుణ్య నియామకాలు, స్పెషల్ రిక్రూట్మెంట్ డ్రైవ్, ఎస్.సి, ఎస్.టి అట్రాసిటీ చట్టం కింద నియామకాలు, తదితర అంశాలపై సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం కారుణ్య నియామకాలు, స్పెషల్ రిక్రూట్మెంట్ డ్రైవ్, ఎస్.సి, ఎస్.టి అట్రాసిటీ చట్టం కింద నియామకాలు, బ్యాక్ లాగ్ పోస్టులు, పిహెచ్ కేటగిరీల కింద వేగవంతంగా నియామకాలు చేపట్టాలని ఆదేశించారు. ఆయా నియామకాలకు సంబంధించి నివేదికలను సిద్ధం చేయాలని ఆదేశించారు. అన్ని శాఖలతో రిపోర్టులను తెప్పించుకోవాలన్నారు. ఈ సమావేశంలో సివిల్ సప్లై డిఎం మరియు ఇంచార్జి డిఆర్ఓ రమేష్ రెడ్డి, ఏపిఈడబ్ల్యూఐడిసి ఈఈ రమణారెడ్డి, కలెక్టరేట్ ఏఓ అలెగ్జాండర్, బిసి వెల్ఫేర్ డిడి ఖుష్బూ కొఠారి, డిఎంహెచ్ఓ డా.ఈబి.దేవి, కలెక్టరేట్ సూపరింటెండెంట్ వసంతలత, వికలాంగుల సంక్షేమ శాఖ ఏడి రసూల్, కలెక్టరేట్ ఏ సెక్షన్ డిటీలు ఆంజనేయులు, లీలాకాంత్, కలెక్టరేట్ సీనియర్ సహాయకులు హుమేరా, కుమారి పాల్గొన్నారు.



# నిర్భయంగా మద్యం దుకాణాలకు దరఖాస్తు చేసుకోవచ్చు

**- ఎవరైనా భయభ్రాంతులకు గురి చేస్తే సహించే ప్రసక్తే లేదు - ఎక్సైజ్ సూపరెండెంట్ గోవింద నాయక్**

పుట్టపర్తి క్రైమ్, మేజర్ న్యూస్ : శ్రీ సత్య సాయి జిల్లా మద్యం దుకాణాలకు దరఖాస్తు లు పక్రియ మందకొడిగా కొనసాగుతుంది. జిల్లా వ్యాప్తంగా 87 షాపులు ఉండగా ఇప్పటి వరకు కేవలం 132 టెండర్లు మాత్రమే దాఖల య్యాయి. జిల్లాలో అధికార పార్టీకి చెందిన కొంతమంది ఎమ్మెల్యేలు మద్యం షాపుకు టెండర్లు వేస్తే షాపులు సీజ్ చేయిస్తామంటూ బెదిరింపులకు పాల్పడు తున్నడంతో దరఖాస్తు దాఖలు పక్రియ మందకొడిగా కొనసాగుతోంది. మరో రెండు రోజులలో గడువు ముగియనుంది. అంతేకాక ప్రభుత్వానికి సైతం పెద్ద ఎత్తున ఆదాయానికి గండిపడుతోంది. అయినప్పటికీ అధికార పార్టీ నేతలలో మార్పు కనిపించలేదు. ఎక్సైజ్ అధికారులు నిత్యం శ్రమిస్తూ అందరిని చైతన్య పరుచుతున్నప్పటికీ ఆశించిన స్థాయి లో ఫలితం రావడం లేదు. ఈ సందర్భంగా ఎక్సైజ్ సూపర్ండెంట్ గోవింద నాయక్ మాట్లాడుతూ ఎమ్మెల్యేలు ప్రజాప్రతినిధుల పేరు చెబుతూ కొంతమంది అసత్య ప్రచా రానికి పాల్పడుతున్నారని అటువంటి గ్లోబల్ ప్రచారాన్ని నమ్మకుండా టెండర్లు నిర్భయంగా దాఖలు చేయ వచ్చునని ఆయన పేర్కొన్నారు. ఎటువంటి అపోహలు తావు లేకుండా ప్రత్యక్షంగా ఎక్సైజ్ కార్యాలయానికి చేరుకొని మద్యం టెండర్లు దాఖలు చేయవచ్చునని ఆయన పేర్కొన్నారు. ఏ ఈ ఎస్ నరసిం హులు మాట్లాడుతూ ప్రజలు ఎటువంటి ఆందోళన చెందవలసిన అవసరం లేదని ఆన్లైన్లో సైతం మద్యం టెండర్లు దాఖలు చేయ వచ్చు అన్నారు. ఇప్పటివరకు 87 షాపులకు గాను 132 దరఖాస్తులు వచ్చాయ న్నారు. ఒకటి రెండు రోజుల్లో గణనీయంగా పెరగవచ్చునని నరసింహులు ఆశాభావం వ్యక్తం చేశారు.





# పంచాయతీ కార్యదర్శుల అధ్యక్షులుగా మమత

**అమడగూరు, మేజర్ న్యూస్ :** మండల పంచాయతీ కార్యదర్శుల ఐక్యతా సంఘాన్ని, కార్యవర్గాన్ని సోమవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల పంచాయతీ కార్యదర్శుల ఐక్యత సంఘం అధ్యక్షులుగా మమత,ఉపాధ్యక్షులుగా భాస్కర్, ట్రెజరర్ చంద్ర, కార్యదర్శిగా రామలింగారెడ్డి, కార్య వర్గ సభ్యులుగా సునియా, నరేంద్ర, శ్రీనివాసులు, జానకిలు ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు వారుతెలిపారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన అధ్యక్షులు, కార్యద ర్శులు, కార్యవర్గ సభ్యులు మాట్లాడుతూ మండలంలో ప్రజా సమస్యల పరిష్కారానికి తమ వంతు కృషి చేస్తామ న్నారు. అలాగే ప్రభుత్వం నిర్వహించే ప్రతి సంక్షేమ పథకం సుమన్వయంతో పనిచేసి మండల అభివృద్ధికి కృషి చేస్తామన్నారు.

జనం కోసమే
సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.
ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్: 63011 07116

విలేకరులు కావలెను
నేటి దినపత్రిక సూర్యలో కింది మండలాల్లో
పనిచేయుటకు ఉత్సాహవంతులైన,
యువకులు విలేకరులుగా కావలెను.
కొత్తచెరువు, కళ్యాణదుర్గం,
కంబదూరు, బ్రహ్మసముద్రం, గుంతకల్లు
రూరల్, విడపనకల్లు, వజ్రకరూరు,
అమరాపురం, రొళ్ల, గుడిబండ, అగళి,
రాయదుర్గం రూరల్, బొమ్మనహాల్,
గుమ్మగట్ట, నార్పల, పెనుకొండ ఇన్ చార్జ్,
పెనుకొండ టౌన్, పెనుకొండ రూరల్,
చెన్నెకొత్తపల్లి,

శ్రీ చింతల వెంకటరమణ స్వామి బ్రహ్మోత్సవాలకు

# జేసీ బ్రదర్స్‌కు ఆహ్వానం

**- బ్రహ్మోత్సవాలకు జేసీ విరాళం**

తాడిపత్రి మేజర్ న్యూస్: తాడిపత్రి పట్టణంలో వెలసిన పురాతన శ్రీ చింతల వెంకటరమణ స్వామి ఆలయం నందు ఈనెల 10వ తేదీ నుంచి బ్రహ్మోత్సవాలు జరగనున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా ఆలయ ఈ.ఓ. రామాంజనేయులు కమిటీ సభ్యులతో కలిసి సోమవారం జేసీ నివాసానికి వెళ్లి మున్సిపల్ చైర్మన్ జెసి ప్రభాకర్ రెడ్డిని, మాజీ మంత్రి జేసీ దివాకర్ రెడ్డిని బ్రహ్మోత్సవాలు ఆహ్వానించారు. కమిటీ సభ్యులతో జేసీ మాట్లాడుతూ రాజకీయ,కుల, మతాలకతీతంగా ఘనంగా బ్రహ్మోత్సవాలు నిర్వహించాలని తెలిపారు. అనంతరం తన వంతు సహాయం 2 లక్షల రూపాయలు బ్రహ్మోత్సవాలకు విరాళం ప్రకటిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకుడు ఎస్వీ రవీంద్రారెడ్డి పాల్గొన్నారు.







# విద్యార్థులకు ఇంటర్న్‌షిప్ ఎంతో అవసరం

## స్టేట్ జీసీడీఓ ఏడీ సయ్యద్ రవూఫ్

**పామిడి, మేజర్ న్యూస్ :** విద్యార్థులకు ఇంటర్న్‌షిప్ ఎంతో అవసరమని స్టేట్ జీసీడీఓ ఏడీ సయ్యద్ రవూఫ్ పేర్కొన్నారు. పట్టణంలోని టీసీ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నూతన విద్యా విధానంలో భాగంగా పదవ తరగతి విద్యార్థులకు సోమవారం ఇంటర్న్‌షిప్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... జనరల్ సబ్జెక్ట్ లతో పాటు ఒక విద్యను కూడా విద్యార్థులు నేర్చుకోవాల్సి ఉంటుందన్నారు. విద్యా ర్థులకు ఎలక్ట్రికల్, బేకరిలో ఫుడ్ ప్రాసెసింగ్, ఎలక్ట్రానిక్స్ అండ్ హార్డ్ వేర్ పై అవగా హన కల్పించారు. విద్యార్థులకు నిజ జీవితంలో అనుభవాన్ని అందించడం ద్వారా వివిధ పరికరాల పనితీరు, వాటి వినియోగంలో ఎదురయ్యే సమస్యలకు పరిష్కా రాలను నేర్చుకోగలుగుతారన్నారు. విద్యార్థులు ఈ కార్యక్రమం ద్వారా తమ చదువు తర్వాత సులభంగా ఉద్యోగాలు సాధించగలమన్నారు. పరిశ్రమలలో విద్యను నేర్చు కోవడం ద్వారా తాము కూడా ముస్ముందు పారిశ్రామిక వేత్తలుగా ఎదిగి మరికొంత మందికి ప్రత్యక్షంగా ఉపాధిని అందించగలమన్న భరోసాను కల్పించి వారమవుతా మన్నారు. అనంతరం పాఠశాల ప్రాధానోపాధ్యాయుడు రామ్ కుమార్ మాట్లాడుతూ... తమ పాఠశాలలో రెండు ఒకేషనల్ గ్రూపులకు వృత్తి విద్యలను ప్రభుత్వం నియమించడంతో విద్యార్థులకు ఎంతో ఉపయోగకరంగా ఉందన్నారు. ఎలక్ట్రానిక్స్ అండ్ హార్డ్ వేర్ విద్యను బీ సత్యం, ఫుడ్ ప్రాసెసింగ్ను విద్యను జె రమాదేవి బోధి స్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఒకేషనల్ కో ఆర్డినేటర్ సీ మధు మనోహర్, యోగేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## చేనేత కార్మికుల సమస్యలు

# తక్షణమే పరిష్కరించాలి

### సిపిఐ ఆధ్వర్యంలో తహశీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా

**యాడికి, మేజర్ న్యూస్ :** మండల కేంద్రం తహశీల్దార్ కార్యాలయ ఆవరణ యందు సోమవారం చేనేత కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సిపిఐ నాయకులు చేనేత కార్మికులతో కలిసి ధర్నా నిర్వహిం చారు. ఈ సందర్భంగా సిపిఐ తాడిపత్రి నియోజకవర్గ కార్యదర్శి రంగ య్య, సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు వెంకట రాముడు యాదవ్, సిపిఐ మండల కార్యదర్శి జూటూరు మహమ్మద్ రఫీ మాట్లాడుతూ దేశములో వ్యవసాయము తర్వాత చేనేతరంగము రెండవ అతి పెద్ద రంగమని ప్రభుత్వాలు చేనేతరంగాన్ని పట్టించుకోలేదన్నారు. ప్రతి చేనేత కార్మికు డికి చేనేత గుర్తింపు కార్డు ద్వారా ముద్ర రుణాలు లక్ష రూపాయలు మంజూరు చేయాలన్నారు. చేనేత కార్మిక కుటుంబానికి 200 యూనిట్లు ఉచిత విద్యుత్ అందించాలని, చేనేత కార్మికులకు ఇచ్చిన రుణాలన్నీ మాఫీ చేసి తిరిగి కొత్త రుణాలు ఇవ్వాలన్నారు. వివిధ డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని తహసిల్దార్ ప్రతాపరెడ్డి కు అందజేశారు. ఈ కార్యక్ర మంలో రైతు సంఘం నియోజకవర్గ అధ్యక్షులు శ్రీరాములు, రైతు సంఘం నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి ఓబిరెడ్డి, సిపిఐ మండల సహాయ కార్యదర్శి వడ్డె రాముడు, సిపిఐ సీనియర్ నాయకులు గరిడి శివన్న, చేనేత మండల కార్యదర్శి బండారు రాఘవ, సిపిఐ నాయకులు చిన్న కుల్లాయి రెడ్డి, రైతు సంఘం సీనియర్ నాయకులు ఆదినారాయణ యాదవ్, సిపిఐ నాయకులు వెంకటస్వామి, ఆంజనేయులు, వెంగమ నాయుడు కాలనీ నేతన్నలు తదితరులు పాల్గొన్నారు.

## ఇళ్ల స్థలాల అర్జీలను

# పరిష్కారం చేయాలి

### వ్యవసాయ కార్మిక సంఘం తహశీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా

**గోరంట్ల, మేజర్ న్యూస్ :** గోరంట్ల మండల పరిధిలోని గోరంట్ల, మందలపల్లి, బూచేపల్లి, గంగంపల్లి, బూదిలి, గంగంపల్లి తాండా తదితర గ్రామాలలో ఇల్లు లేని పేదలు సుమారు 300 మంది గత ఆరు నెలల క్రితం ఇళ్ల స్థలాల కోసం దరఖాస్తు చేసుకున్నారనీ, వెంటనే సమస్యను పరిష్కారం చేయాలని బాధితులతో కలిసి వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో సంఘం జిల్లా కమిటీ సభ్యులు స్వర్ణలత అధ్యక్షతన తహసిల్దార్ కార్యాలయం వద్ద నిరసన కార్యక్రమం నిర్వహించారు. అలాగే వివిధ డిమాండ్ల తో కూడిన వినతి పత్రంను తహసిల్దార్ మారుతికి సమర్పించారు. ఈ సందర్భంగా కార్యక్రమంలో సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పెద్దన్న మాట్లాడుతూ సంబంధిత అధికారులు ఇప్పటివరకు దరఖాస్తుల విచారణ కాని పరిష్కారం గాని చేయలేదన్నారు. దరఖాస్తు దారులందరూ దళిత, గిరిజన మరియు వెనకబడ్డ వర్గాలవారు. గ్రామీణ ప్రాంతాల నుండి పొట్టకూటి కోసం మండల కేంద్రంలో బాడుగ ఇళ్లలో నివాసం అంటూ రోజువారి కూలీలుగా మరియు ఇంటి పనులు ద్వారా ఉపాధి పొందుతూ వచ్చిన అరకొరదాయంతో పిల్లల చదివించుకుంటూ కుటుంబాలను పోషించుకుంటున్నారనీ, పెరుగుతున్న నిత్యావసర ధరలు ఇంటి బాడుగలు భారంగామారుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వం ఇచ్చిన జగనన్న లేఔట్ లో పేదలన మరిచి



నాయకులు వారి బంధువులకు ధారాదత్తం చేశారు. దరఖాస్తుదారుల పట్ల వివక్షమాని న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. రాబోవు కాలంలో పేదల కండగా నిలబడే న్యాయం జరిగేంతవరకు వ్యవసాయ కార్మిక సంఘం ఎర్రజెండా అండగా ఉంటుందని పేదలకు భరోసా ఇచ్చారు. అదేవిధంగా సంఘం జిల్లా ఉపాధ్యక్షులు నర్సింపల్లి ఆంజనేయులు మాట్లాడుతూ భవిష్యత్తులో పేదలను సమీకరించి ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమించి గుడిసెలు వేసి పోరాడుతామని తెలిపారు. తహసిల్దార్ మాట్లాడుతూ ఈనెల చివరికి విచారణ పూర్తి చేసి చట్టబద్ధంగా న్యాయం చేస్తామని తదుపరి చర్యల కోసం నవంబర్ 1వ తేదీన ప్రతినిధులు వచ్చి కలవాలని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం నియోజకవర్గ కన్వీనర్ కొండా వెంకటేశులు మండల కో కన్వీనర్ రామాంజనేయులు ఇళ్ల స్థలాల దరఖాస్తుదారులు గీతమ్మ, నందిని, రేఖా, ఖైరున్‌బీ, హుస్సేన్‌బీ, మంజుల, శంకరమ్మ, రూపావతి, సాలమ్మ మరియు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు అందుబాటులో ఉంటూ...

# పంచాయితీల అభివృద్ధిపై దృష్టి సారించండి

### ఎంపీడీవో ను మర్యాదపూర్వకంగా కలిసిన తెదేపా నాయకులు బోధపాటి గోవిందప్ప

**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** మండల ప్రజలకు అందుబాటులో ఉండి, వారు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని తెదేపా నాయకులు, మాజీ సర్పంచ్ బోధపాటి గోవిందప్ప కొత్తగా బాధ్యతలు తీసుకున్న ఎంపీడీవో రవి ప్రసాద్ ను కోరారు. సోమవారం మాజీ సర్పంచ్ బోధపాటి గోవిందప్ప లత్తవరం, లత్తవరం తండా తెదేపా శ్రేణులతో ఎంపీడీవో రవి ప్రసాద్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఆయనను శాలువలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. మండలంలో ప్రతి పంచాయతీ అభివృద్ధికి కృషి చేయాలని ఆయన ఎంపీడీవోను కోరారు. అందుబాటులో ఉన్న మండల పరిషత్ నిధులతో గ్రామాల్లో రోడ్లు, మురుగు కాలువల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. మండల ప్రజలకు అందుబాటులో ఉంటూ, వారి సమస్యలను పరిష్కరిస్తానని, అదేవిధంగా రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ తోడ్పాటుతో మండలంలో ప్రతి పంచాయతీ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని నాయకులకు భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో లత్తవరం ఉప సర్పంచ్ వంకలపాటి లక్ష్మి, లత్తవరం తాండా ఉప సర్పంచ్ సుంకమ్మ, పంచాయతీ కార్యదర్శి రాఘవేంద్ర, సచివాలయ కార్యదర్శి ఆశిర్ బాబు, తెదేపా శ్రేణులు పాల్గొన్నారు.



## శ్రీ లలిత త్రిపుర సుందరి దేవి

# అలంకారంలో అమ్మవారు



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని రామసాగరం గ్రామ సమీపంలో ఉన్నబుదిగుమ్మ శ్రీ పద్మావతి వెంకటరమణ స్వామి ఆలయంలో శ్రీ లలిత త్రిపుర సుం దరి దేవి అలంకారంలో దర్శనమి చ్చారు. దేవి శరన్నవ రాత్రి ఉత్సవా ల్లో భాగంగా ఐదవ రోజు పద్మావతి అమ్మవారికి తెల్లవారుజాము నుంచి అర్చకులు వాసుదేవ స్వామి దేవి మూర్తికి పట్టు వస్త్రాలు, సుగంధ పరిమాణాలతో అందంగా అలంకరించి శ్రీ లలిత త్రిపుర సుందరి దేవి రూపంలో కొలువు తీర్చారు. అనంతరం అమ్మవారికి విశిష్ట పూజలు శాస్త్రోక్తముగా జరిపారు. తదుపరి భక్తులకు అమ్మవారి దివ్య మంగళ స్వరూపాన్ని దర్శించుకునే అవకాశం కల్పించారు. భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి అమ్మవారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. వచ్చిన భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. సోమవారం పూజా కార్యక్రమాలు చేయించిన వారు ఎర్రిస్వామి భార్య శకుంతలమ్మ(రామసాగ్రం) కుటుంబ సభ్యులు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తుల పాల్గొని పద్మావతి అమ్మవారిని దర్శించుకున్నారు. వచ్చిన భక్తులకు ఆలయ కమిటీ సభ్యులు అన్ని సౌకర్యాలు కల్పించారు.



## ఎంపీడీవోను మర్యాదపూర్వకంగా

# కలిసిన తెదేపా నాయకులు

**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** స్థానిక మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా బాధ్యతలు తీసుకున్న బి.వి రవి ప్రసాద్ ను తెదేపా నాయకులు సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు. తెదేపా మండల కన్వీనర్ విజయభాస్కర్ పార్టీ నాయకులు మాజీ సర్పంచ్ చాబాల ఎర్రి స్వామి, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ మారెన్న, పార్టీ ఎస్సీ విభాగం నాయకులు వరప్రసాద్, పెద్ద ముష్టూర్ రామకృష్ణ, నాయకులు కోకా సిద్దప్ప, ఇంద్రావతి సుధాకర్, భగవాన్ తో కలిసి ఎంపీడీవో రవి ప్రసాద్ కు శుభాకాంక్షలు తెలిపారు. ఆయనను శాలువతో సత్కరించి, మొక్కను బహుకరించారు. మండల ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని నాయకులు ఆయనను కోరారు. మండలంలో ప్రతి పంచాయతీ అభివృద్ధికి ప్రత్యేక చొరవ తీసుకుంటానని ఎంపీడీవో నాయకులకు భరోసా కల్పించారు. మండల ప్రజలకు అందుబాటులో ఉంటానని, వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. అంతకుముందు పార్టీ నాయకులు నెట్టెం రాంబాబు, బోయ నాగరాజు ఎంపీడీవో ను కలిసి వారికి శుభాకాంక్షలు తెలిపారు. తెదేపా నాయకులు చలపతి, నరేష్ ఎంపీడీవోను కలిసి వారిని శాలువతో సత్కరించారు.



## నూతన ఎంపీడీవో, ఈఓఆర్డిలను సన్మానించిన ఎంపీపీ పెద్దన్న

**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని స్థానిక ఎంపీడీవో కార్యాలయం నందు నూతన ఎంపీడీవోగా టి .లక్ష్మీనారాయణ ఈవో ఆర్డిగా వై. నాగేశ్వర శాస్త్రి పదవీ బాధ్యతలు చేపట్టిన అధికారులకు మండల ఎంపీపీ పెద్దన్న పంచాయతీ సెక్రెటరీలు, ఉపాధి హామీ సిబ్బందితో కలిసి సోమవారం ఎంపీడీవో కార్యాలయంలో శాలువ తో సన్మానించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ మండలంలోని సమస్యలు ఏమైనా మీ దృష్టికి వస్తే వాటిని పరిష్కరించేందుకు మీ వంతు కృషి చేయాలని అంతేకాక గ్రామాలలో ఏమైనా డ్రైనేజీ, నీటి సమస్య ఉంటేపంచాయతీ సెక్రెటరీ, సర్పంచుల ఆధ్వర్యంలో సమస్యలు తీర్చాలని ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా వారి సమస్యలను తీర్చాలని తెలిపారు. అనంతరం అధికారులు మాట్లాడుతూఏవైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకొస్తే వాటిని పరిష్కరించేందుకు తమ వంతు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## తపోవనం శివాలయంలో ఆధ్యాత్మిక సంగీత విభావరి

### మధుర గానంతో ఆకట్టుకున్న ఆచార్య కె. సుధాకర్ బాబు

### గాయకులను సన్మానించిన ఆలయ కమిటీ సభ్యులు



**అనంతపురం విద్య మేజర్ న్యూస్:** తపోవనం శివాలయంలో దేవి శరన్నవరాత్రుల్లో భాగంగా సోమవారం ప్రత్యేక ఆధ్యాత్మిక సంగీత విభావరి నిర్వహించారు. అనంత ఘంటసాల ఆరాధన సమితి ఆధ్వర్యంలో శ్రీకృష్ణదేవరాయ విశ్రాంత రిజిస్ట్రార్ ఆచార్య కే సుధాకర్ బాబు, నాగరాజు, గాయనీలో శ్రీదేవి విజయలక్ష్మి, రామయ్య మురళి నాగేశ్వరరావు ఆధ్యాత్మిక పాటలను ఆలపించారు. ఆచార్య కె సుధాకర్ బాబు తన మధుర గానంతో అలనాటి గాయకులు ఆలపించిన సుస్వరాలను మధురంగా పలికించారు. ఈ సందర్భంగా గాయకులను పలువురు ప్రశంసించారు. భక్తి పాటల ఆలాపనతో ఆలయ ప్రాంగణమంతా ఆధ్యాత్మికత సంతరించుకుంది. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు గాయకులను ఘనంగా సన్మానించారు.

## నల్లమాడ ఏపీఎంగా గోపాల్



**నల్లమాడ, మేజర్ న్యూస్:** డిఆర్డిఏ వెలుగు నల్లమాడ మండల ఏపీఎంగా గోపాల్ సోమవారం వెలుగు కార్యాలయంలో బాధ్యతల స్వీకరించారు. ఇక్కడ పనిచేసిన ఏపీఎం జయంతి తనకల్లు మండలానికి బదిలీగా గా అమడగూరు మండలంలో పనిచేసిన గోపాల్ నల్లమాడ కు బదిలీపై వచ్చినట్లు తెలిపారు. ఆయన మాట్లాడుతూ తెలుగు సంఘాల అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేయడం జరుగుతుందన్నారు. గ్రామా లలో మహిళా సంఘాల బలోపేతం చేయడం ఆర్థిక వనరులు సమకూర్చుడం పాటు ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి, ప్రజా ప్రతినిధుల సహకారం తో మండల అభివృద్ధికి కృషి చేయనున్నట్లు తెలిపారు.

## రజకులు ఆర్థికంగా, రాజకీయపరంగా ఎదగాలి

### - జిల్లా అధ్యక్షులు నరసింహులు



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** రజకులు ఆర్థికంగా, సామాజికంగా, విద్యాపరంగా, రాజకీయంగా ఎదగాల్సిన అవసరం ఉందని శ్రీ సత్య సాయి జిల్లా అధ్యక్షులు నరసింహులు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇటీవలే చేతి వృత్తిదారుల సమైక్య ఆధ్వర్యంలో గుంటూరులో రాష్ట్ర సదస్సు జరిగిందని, ఈ సదస్సులో ముఖ్య అతిథులుగా రాష్ట్ర రజక వృత్తిదారుల సమైక్య ప్రధాన కార్యదర్శి లింగమయ్య శ్రీ సత్యసాయి జిల్లా జ్యోతి వృత్తిదారుల సమైక్య సంఘం అధ్యక్షులు బత్తలాపురం నర్సింహులు హాజరు కావడం జరిగిందని, ఎన్నో విషయాలు తెలియజేయడం జరిగిందన్నారు. వెనుకబడిన కులం ఏదైనా ఉంది అంటే అది రజకుల కులమేనని తెలిపారు.

రజకులను ఎస్సీ జాబితాలో వెంటనే చేర్చాలని, రాజకీయ ప్రాధాన్యత కల్పించాలని,, బీసీ కార్పొరేషన్ ద్వారా నేరుగా సబ్సిడీ లోన్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా ధోబి గాట్లు వెంటనే ఏర్పాటు చేయాలని దోబీలకు ఉచిత కరెంటుగా 500 యూనిట్ ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. ప్రభుత్వాలు మారినా మా జీవన పరిస్థితులు మారలేదని వారు వాపోయారు. ప్రస్తుత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కు కలిసి గతంలో వినతి పత్రం కూడా ఇవ్వడం జరిగిందని తెలిపారు. రజకుల కు ప్రభుత్వ ఆసుపత్రిలోనూ, సబ్ జైల్లోనూ, దేవస్థానాల్లోనూ,రజక ధోని పోస్టులు వారికే ఇవ్వాలని ప్రభుత్వాన్ని వారు కోరారు. ప్రస్తుతం ఎన్డీఏ కూటమి ద్వారా రజకులకు తగిన న్యాయం చేయాలని వారు తెలిపారు. త్వరలో జరిగే అసెంబ్లీ సమావేశాల్లో రజకుల్ని ఎస్సీ జాబితాలోకి చేర్చే విషయాన్ని తప్పనిసరిగా పెట్టాలని తెలిపారు. రజకులకు ప్రత్యేకంగా ఒక కాలిని ఏర్పాటు చేసి ఇంటి నిర్మాణం చేపట్టాలని తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇచ్చిన ఎన్నికల హామీలను నిలబెట్టుకోవాలని వారు తెలిపారు. త్వరలో రజకుల అందరూ కలిసి ఎమ్మార్వోకు.. ఆర్డీఓకు, నియోజకవర్గ ఎమ్మెల్యేకు, ఆయా మంత్రులకు, జిల్లా కలెక్టర్లకు మెమొరండం ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. రజకులను ఎస్సీ జాబితాలో చేర్చేంతవరకు తాము తీవ్రంగా పోరాడుతామని, ఉధృతమైన పోరాటంతో పాటు రిలే నిరాహార దీక్షలు కూడా చేపడుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ధర్మవరం రజక వృత్తిదారుల సంఘం నాయకులు జి రామకృష్ణ 28వ వార్డు రజక సంఘం నాయకులు రాము, ఓవన్న తదితరులు పాల్గొన్నారు.

### మంజూరు చేసిన ఇంటి పట్టాలలో

## ఇంటి నిర్మాణాలు చేపట్టేలా చర్యలు తీసుకోవాలి: సిపిఐ



**నల్లమాడ, మేజర్ న్యూస్ :** నల్లమాడ గ్రామ పంచాయతీ పరిధిలో సర్వే నెంబర్ 52 లో దాదాపు 1200 మంది కి గత వైసిపి ప్రభు త్వం జగనన్న కాలనీ ద్వారా లేవుట్ వేసి ఇంటి పట్టాలు మంజూరు చేసి ఇంటి నిర్మాణాలు చేపట్టా లని సోమవారం తహసీల్దార్ కార్యా లయం లో డిప్యూటీ తహసీల్దార్ సునీత కి సిపిఐ నాయకులు వినతి పత్రం అంద జేశారు. ఈ కార్య క్రమానికి ముఖ్య అతిథిగా సిపిఐ పుట్టపర్తి నియోజకవర్గ కార్యదర్శి ఆంజనే యులు హాజరై మాట్లా డుతూ గత వైస్సార్ ప్రభుత్వం లో అర్హులైన పేదలందరికి ఇండ్ల స్థలాలు ఇచ్చి పక్క గృహాలు నిర్మిస్తామని గొప్పలు చేసి ఐదు సంవత్సరాలలో కనీసం ఒక్క ఇంటి నిర్మాణం చేపట్టలేదని, ఆ లేవుట్ లో ఎక్కడ ప్లాట్ వేసి లబ్ధి దారులకు కేటాయిం చారో తెలియని పరిస్థి ఉందని, ఇంటిస్థలాల చదును చేయడానికి ప్రభుత్వం నుండి దాదాపు కోటి రూపా యలు వరకు నిధులు వెచ్చించారన్నారు. పేదలకు ఇంటి నిర్మా ణాలు పూర్తి చేసి ఇవ్వకుండా లబ్ధిదారులను మోసం చేసారని చాలామంది లబ్ధిదా రులకు సొంత ఇల్లు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ప్రభుత్వ అధికారులు వెంటనే లబ్ధిదారులకు 2 సెంట్లు ప్రకారం స్థలం కేటాయించి పక్కా గృహాలు కేటాయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్య దర్శి వెంకటరమణ, రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి చంద్ర, సిపిఐ నాయకులు, నాగేంద్ర, ఆదిలక్ష్మి, గంగాధర్, వెంకటనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధులు ప్రబలకుండా... గ్రామస్తులు అప్రమత్తంగా ఉండాలి

**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** గిరిజన గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలు డెంగ్యూ, మలేరియా, చికెన్ గునియా లాంటి సీజనల్ వ్యాధులు ప్రబలకుండా అవసరమైన జాగ్రత్తలు పాటించాలని ఉరవకొండ ఎంపీడీవో రవి ప్రసాద్, జిల్లా సహాయ మలేరియా నివారణాధికారి కె. సత్యనారాయణ సూచించారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు షేక్షాన్నిపల్లి పంచాయతీ పరిధిలోని రాచర్ల తండాలో వైద్య ఆరోగ్య సిబ్బంది ఆధ్వర్యంలో ఇంటింటి జ్వర సర్వే కార్యక్రమాన్ని చేపట్టారు. ప్రస్తుత వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో దోమల వ్యాప్తి నివారణకు ప్రజలు అవసరమైన జాగ్రత్తలు పాటించాలని అవగాహన కల్పించారు. దోమల వ్యాధి నివారణకు ప్రతి ఒక్కరు దోమతెరలు వాడాలని సూచించారు. గ్రామంలో సీజనల్ వ్యాధుల నివారణలో భాగంగా అవగాహన ర్యాలీ నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు మూడో విడత ఐఆర్ఎస్ ప్రోగ్రాం కింద ఎంపిక చేసిన రాచర్ల తండాలో మలేరియా నియంత్రణకు చర్యలు చేపట్టారు. మలేరియా సిబ్బంది చేత గ్రామంలోని 44 ఇండ్లలో మలేరియా వ్యాధి రాకుండా క్రిమిసంహారిక మందు మొలతిన్, డబ్ల్యూ డి పి 25% మందును ఇళ్లల్లో వారి యజమానులకు నచ్చి చెప్పి స్ప్రేయింగ్ చేయించారు. అనంతరం గ్రామంలో పలు పరిసర ప్రాంతాలను పరిశీలించారు. ప్రతి ఒక్కరు వ్యక్తిగత పరిశుభ్రత తో పాటు తమ ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని గ్రామస్తులకు దిశా, నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో పెద్ద కౌకుంట్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆరోగ్య విస్తరణ అధికారి గోవిందు, పంచాయతీ కార్యదర్శి రాఘవేంద్ర, హెల్త్ అసిస్టెంట్ ఎం. నాగరాజు, ఏఎన్ఎం వరలక్ష్మి, ఆశా, ఆరోగ్య కార్యకర్తలు పాల్గొన్నారు.



### గౌరీ దేవి అలంకరణలో

## శ్రీవాసవి కన్యక పరమేశ్వరి



**హీరేహాళ్ మేజర్ న్యూస్ :** శరన్నవరాత్రుల్లో భాగంగా ఐదో రోజు భక్తులకు గౌరీ దేవి అలంకరణలో శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవి అద్భుత అలంకరణలో భక్తులకు దర్శనం ఇచ్చింది. ఉదయం నుంచి ఆలయంలో అమ్మవారికి పంచామృతా, కుంకుమార్చన, పుష్పలాంకరణ, మహా నివేదన, మహా మంగళహారతి , తదితర ప్రత్యేక, విశేష పూజలలో అమ్మవారు భక్తులు అలంకరణలో దర్శమించింది. ప్రత్యేకించి ఈ సందర్భంగా రాయదుర్గం పట్టణంలోనే కోటలో వెలిసిన నగరేస్వరి కన్యకా పరమేశ్వరి దేవి ఆలయంలో భక్తులు ఉదయం నుంచి అమ్మవారిని ప్రార్థించి, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాద వినియోగాలు పురోహితులు అందించారు.

## గోరంట్ల ఈఓపిఆర్డి గా శివన్న బాధ్యతలు స్వీకరణ

**గోరంట్ల, మేజర్ న్యూస్ :** గోరంట్ల మండల ఈవో పిఆర్టిగా శివన్న సోమవారం బాధ్యతలు స్వీకరించారు.



ఈవోఆర్డీగా పనిచేస్తున్న సుధాకర్ పదవీ విరమణ పొందడంతో ఆయన స్థానంలో ఇటీవల జరిగిన సాధారణ బదిలీల్లో భాగంగా లేపాక్షి ఈ ఓఆర్ డి గా పనిచేస్తున్న శివన్న ను గోరంట్లకి బదిలీ చేశారు. దీంతో ఆయన బాధ్యతలు చేపట్టారు.

### పేద ఖైదీలకు సాధికార కమిటీ అమలుపై

# జిల్లా స్థాయి కమిటీ ఏర్పాటు చేసుకోవాలి

#### - జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్

**పుట్టపర్తి మేజర్ న్యూస్:** పేద ఖైదీలకు సాధికార కమిటీ అమలుపై జిల్లా స్థాయి కమిటీ చేపట్టాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ ఆదేశించారు. సోమవారం కలెక్టర్ కార్యాలయంలో పేద ఖైదీలకు సాధికార కమిటీ అమలు, జిల్లా కమిటీ సభ్యుల ఎంపికపై సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కేంద్ర హెూం మంత్రిత్వ శాఖ పేద ఖైదీల కోసం ఒక పథకాన్ని రూపొందించిందని, దాని ద్వారా ఆర్థిక సహాయం అందజేస్తుందన్నారు. తమపై విధించిన జరిమానా చెల్లించలేక, ఆర్థిక ఇబ్బందుల కారణంగా బెయిల్ పొందలేక, జైళ్ల నుంచి విడుదల కాలేకపోతున్న పేద ఖైదీలకు అయ్యే ఖర్చును కేంద్ర ప్రభుత్వమే భరిస్తుందన్నారు. పేద ఖైదీలకు ఆసరా పథకం అమలు కోసం మార్గదర్శకాలు, కార్యాచరణ ప్రక్రియను ప్రవేశ పెట్టడం



జరిగిందన్నారు. జిల్లా కలెక్టర్, ఎస్పీ, సంబంధిత జైలు సూపరిండెంట్,జిల్లా జడ్జి కమిటీ సభ్యులుగా ఉంటారన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా జైలు అధికారి రవిశంకర్ రెడ్డి, జిల్లా లోని జైలు అధికారులు బ్రహ్మానంద రెడ్డి, అంజ నాయక్, శ్రీనివాసరావు, వాసుదేవరెడ్డి, రామాంజనేయులు, చంద్రకళ. శ్రీనివాసరావు పాల్గొన్నారు.

### గాజా పై ఇజ్రాయిల్ దాడులు ఆపాలని

# సిపిఐ ఆధ్వర్యంలో శాంతి ర్యాలీ..

**హిందూపురం టౌన్, మేజర్ న్యూస్** : హిందూపురం పట్టణంలో గాజా పై ఇజ్రాయిల్ దాడులు ఆపాలని వామపక్ష పార్టీల రాష్ట్ర పిలుపులో భాగంగా హిందూపురం పట్టణంలో ఎన్టీఆర్ సర్కిల్ నుండి ఆర్టీసీ బస్టాండ్ వరకు సిపిఐ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన సిపిఐ జిల్లా కార్యదర్శి వేమయ్య యాదవ్ , ర్యాలీ అనంతరం సిపిఐ హిందూపురం కార్యదర్శి కనిశెట్టిపల్లి వినోద్ కుమార్ అధ్యక్షత వహించగా ముఖ్యఅతిథిగా సిపిఐ జిల్లా కార్యదర్శి వేమయ్య మాట్లాడుతూ గాజా పై ఇజ్రాయిల్ దాడులు ఆపాలని "ప్రపంచశాంతి వర్ధిల్లాలని" "యుద్ధం వద్దు శాంతి ముద్దు" అంటూ నినాదాలు చేశారు. దాదాపు 42,000 మంది పిల్లలు, మహిళలు ఈ యూద్ధం వల్ల చనిపోయారని నేటికీ ఇజ్రాయిల్ ఈ యుద్ధాన్ని ప్రారంభించి సంవత్సరం అయినదని వామపక్ష పార్టీల రాష్ట్ర పిలుపులో భాగంగా ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్ రెడ్డి,



ఏఐటియుసి జిల్లా కోశాధికారి బాబు, ఏఐటీయూసీ పట్టణ కార్యదర్శి మారుతి రెడ్డి, ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు నరసింహమూర్తి, ఏఐటియుసి ఉపాధ్యక్షులు సమీవుల్లా, గంగాధర, కమల్ భాష, నౌషాద్, సహాయ కార్యదర్శులు ముత్యాలప్ప, జిలాన్, లింగప్ప, జియ, కిరణ్, చాంద్ భాషా, గౌస్ తదితరులు పాల్గొన్నారు.

## చాముండేశ్వరి దేవి అవతారంలో దర్శనమిచ్చిన గంగమ్మ తల్లి...



రామగిరి మేజర్ న్యూస్: దేవీ నవరాత్రుల సందర్భంగా మండలంలోని గంగమ్మ తల్లి చాముండేశ్వరి దేవి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చింది. ఈ సందర్భంగా దేవాలయాన్ని ప్రత్యేకంగా అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మండలంలోని బెస్త సేవా సంఘం భక్తులకు దేవీ నవరాత్రుల సందర్భంగా అన్నదానం నిర్వహించారు.

## వరద బాధితుల సహాయార్థం నల్లమాడ సర్పంచ్ విరాళం



నల్లమాడ, మేజర్ న్యూస్: సర్వం కోల్పోయిన వరద బాధితులను ఆదు కునేందుకు తాము కూడా ఉన్నామంటూ నల్లమాడ సర్పంచ్ రమావత్ భారతి చాంప్లా నాయక్ ముఖ్య మంత్రి సహాయనిధికి 20వేల రూపాయలు పంచాయతీ జనరల్ ఫండ్ ద్వారా అం దించడం జరిగింద న్నారు. పుట్టపర్తి నియోజకవర్గ శాసనసభ్యురాలు పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డిల ఆదేశాల మేరకు చెక్కును అందించి నట్లు తెలిపారు. 20వేలు వరద బాధితులకు ఆర్థిక సాయం అందించిన సర్పంచుకు పలువురు తెదేపా నాయకులు అభినందించారు.

## సభ్యత్వ నమోదుకు స్పందన



పుట్టపర్తి రూరల్ మేజర్ న్యూస్ సత్య సాయి జిల్లా బిజెపి నాయకులు చేపట్టిన సభ్యత నమోదు కార్యక్రమానికి పుట్టపర్తి సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి వద్ద అనూహ్య స్పందన లభించింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిజెపి జిల్లా అధ్యక్షులు జిఎం శేఖర్ సోమవారం ఒక్క రోజు 500 వరకు సభ్యత్వాలు చేసినట్లు నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కల్లుగీత ఫెడరేషన్ కన్వీనర్ హరికృష్ణ గౌడ్, జిల్లా జిల్లా మీడియా ఇంచార్జ్ ప్రసాద్, జిల్లా కోశాధికారి సురేంద్రబాబు పట్టణ అధ్యక్షులు రామాంజనేయులు ప్రధాన కార్యదర్శులు నారాయణ శ్రీనివాస , జిల్లా కార్యదర్శి గంగిశెట్టి ఎస్సీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు బిజెపి సీనియర్ నాయకులు ధనుంజయ రెడ్డి లక్ష్మీనారాయణ నాయక్ సభ్యత్వ కార్యక్రమంలో పాల్గొనగా, పుట్టపర్తి మండల వాసిలే కాక వివిధ ప్రాంతాల నుండి వచ్చిన సత్యసాయి భక్తులు, ఆసుపత్రికి వచ్చిన పలువురు ఈ సభ్యత్వాన్ని తీసుకున్నారు. ఈ సందర్భంగా లాయర్ హరికృష్ణ మాట్లాడుతూ, నెలరోజుల నుండి రాష్ట్రవ్యాప్తంగా దేశవ్యాప్తంగా అనూహ్య స్పందన లభిస్తుందని, ఎక్కడ చూసినా మంచి ఆదరణ లభిస్తుందని, ప్రజలే తమ సభ్యత్వాన్ని చేసుకొండని స్వచ్ఛందంగా ముందుకు వస్తున్నట్లు ఆయన తెలిపారు. దీనికి కారణం ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సంక్షేమ పథకాలు దేశ ప్రజలు బిజెపి వైపు మొగ్గు చూపడానికి ఇదొక నిదర్శనం అని తెలిపారు.ప్రజా ఉపయోగకరమైన పాలన అవినీతి రహిత సమాజాన్ని స్థాపనకు ఆయన కృషి చేస్తున్నారని, దేశంలో సభ్యత్వ నమోదు ప్రక్రియ మూడవ స్థానంలో చేరిందని, తెలిపారు.

## విద్యుత్ కనెక్షన్లు, ట్రాన్స్ఫార్మర్లు పంపిణీ పై రైతుల హర్షం



రామగిరి మేజర్ న్యూస్: టిడిపి ప్రభుత్వం రైతుల ప్రభుత్వమని అందుకు నిదర్శనమే పరిటాల సునీతమ్మ రైతులకు అందించిన విద్యుత్ కనెక్షన్లు, ట్రాన్స్ఫార్మర్లు పంపిణీ అని రామగిరి మండల రైతులు పేర్కొన్నారు. ఇటీవల మండలంలోని రైతులకు ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ విద్యుత్ కష్టాలు రాకుండా చూడాలని చెప్పి రైతులకు విద్యుత్ కనెక్షన్లు, ట్రాన్స్ఫార్మర్లు పంపిణీ చేసిన సంగతి తెలిసిందే . వివరాల్లోకి వెళితే గత కొన్ని రోజులుగా ట్రాన్స్ఫార్మర్ల కోసం నిరీక్షిస్తున్న రైతులకు ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ చొరవతోనే ట్రాన్స్ఫార్మర్లు మంజూరు అయ్యాయి. రైతుల కళ్ళల్లో ఆనందం నిండింది అని రైతులు పేర్కొన్నారు. రైతుల శ్రేయభివృద్ధి కోసం కృషి **చేస్తున్న ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మకు రైతులు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేశారు.**

## నూతన ఎంపీడీవోకి శుభాకాంక్షలు తెలిపిన టిడిపి నాయకులు

గార్లదిన్నె మేజర్ న్యూస్: నూతన ఎంపీడీవో యోగానంద రెడ్డి ని సోమవారం ఆయన చాంబర్లో టిడిపి నాయకులు సిరివరం ఎంపీటీసీ సురేందర్ రెడ్డి , కోటంక జయరాముడు, ఈశ్వరయ్య మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.



## సబ్సిడీ పప్పుశనగకు రిజిస్ట్రేషన్

రొద్దం, మేజర్ న్యూస్ : మండలంలోని నల్లరేగడి భూములు ఉన్న రైతులకు నేటి నుండి సబ్సిడీ పప్పుశనగకు రైతుసేవా కేంద్రంలో రిజిస్ట్రేషన్ చెయ్యడం జరుగుతుందని రొద్దం మండల వ్యవసాయాధికారి ఒక ప్రకటనలో తెలిపారు. రైతులు తమ పరిధిలోని రైతుసేవా కేంద్రానికి వెళ్ళి రిజిస్ట్రేషన్ చేసుకోవాలని తెలియజేశారు. జె.జి.11 రకం ధర క్వింటాలుకు 9400 రూపాయలు కాగా 25% సబ్సిడీ పోను రైతు వాటాగా 7050 రూపాయలు క్వింటాలుకు చెల్లించాలన్నారు. ఎకరాకు 20 కేజీల ప్రకారం 10 ఎకరాలకు గరిష్ఠంగా 200 కేజీల వరకు ఒక రైతుకి ఇవ్వడం జరుగుతుందని మండల వ్యవసాయాధికారి తెలియజేశారు.

## గంగమ్మ దేవికి ప్రత్యేక పూజా కార్యక్రమం

. మడకశిర, మేజర్ న్యూస్: మండల పరిధిలోని చందకచర్ల గ్రామంలో ప్రసిద్ధి చెందిన గంగమ్మ దేవికి శరన్నవరాత్రులు సందర్భంగా సోమవారం అమ్మవారికి ప్రత్యేక అలంకరణతో పూజ కార్యక్రమాలు గ్రామ పెద్దలు చేపట్టారు. భక్తిశ్రద్ధలతో అమ్మవారికి పూజలు నిర్వహించి, ప్రసాదాలను అర్చకులు భక్తాదులకు అందజేశారు. ప్రత్యేక అలంకరణతో గంగమ్మ అమ్మవారు భక్తులకు దర్శనం ఇవ్వడంతో భక్తాదులు ఆనందం వ్యక్తం చేశారు .



ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, ఆలయ అర్చకులు, ప్రజలు, మహిళలు, భక్తాదులు తదితరులు పాల్గొన్నారు.

## అర్జీదారుల సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం వహించవద్దు

#### - జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ

**- అనంతపురం అర్బన్, రూరల్ ప్రజా సమస్యల పరిష్కార వేదికకు 40 అర్జీలు**

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ప్రజలు ఇచ్చిన అర్జీల పై నిర్లక్ష్యం వహించవద్దని, సత్వరమే పరిష్కరించాలని అనంతపురం అర్బన్, రూరల్ మండల అధికారులకు జాయింట్ కలెక్టర్ శివ నారాయణ శర్మ ఆదేశించారు. సోమవారం నగరంలోని డిఆర్డిఏ కార్యాలయంలో అనంతపురం అర్బన్, రూరల్ మండలానికి సంబంధించి ప్రత్యేకంగా నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో పాల్గొని ప్రజల నుంచి జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ ప్రజల నుంచి 40 అర్జీలను స్వీకరించారు. జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో వచ్చిన అర్జీలను త్వరితగతిన నాణ్యతగా పరిష్కరించాలన్నారు. ప్రత్యేక దృష్టి సారించి సకాలంలో అర్జీలను పరిష్కరించాలని, ఇందులో ఎలాంటి ఆలస్యం ఉండరాదని ప్రాథమికగా గుర్తించి పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ వసంతబాబు, తహసీల్దార్లు మోహన్ రావు, హరికుమార్, వివిధ శాఖల మండల అధికారులు, విఆర్ఓలు, తదితరులు పాల్గొన్నారు.



# క్షేత్రస్థాయిలో పర్యటించి సమస్యలు పరిష్కరించాలి..

**– జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్**



పుట్టపర్తి మేజర్ న్యూస్: "ప్రజా సమస్యల పరిష్కార వేదికల వచ్చిన వినతులను క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కరించే దిశగా అధికారులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ చేతన్ పేర్కొన్నారు. సోమవారం కలెక్టర్ కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కలెక్టర్ అధ్యక్షతన జరిగింది. ప్రభుత్వ ప్రాధాన్యత అంశాలు, జిల్లాలో దృష్టి సారించాల్సిన అంశాలపై శ్రద్ధ వహించాలని సూచించారు. జిల్లాలోని మండలాల ప్రత్యేక అధికారులు వారానికి ఒక్కరోజు శుక్రవారం వసతి గృహాలు, రైతు సేవా కేంద్రాలు, ప్రభుత్వాసుపత్రులు తనిఖీలు చేసి, సమస్యలు గుర్తించి వాటిని పరిష్కరించే దిశగా కృషి చేయాలని తెలిపారు. క్షేత్రస్థాయిలో మీ మాతృ శాఖలకు సంబంధించిన అంశాలపై సమీక్షించుకోవాలని తెలిపారు. ప్రతి సోమవారం ఉదయం 9.30 నుండి10.30 లోపు, శుక్రవారం క్షేత్రస్థాయి పర్యటనలో సమస్యలపై రాండమైజేషన్ పై చర్చించడం జరుగుతుందని తెలిపారు. ఆయా శాఖల సమన్వయ సమావేశం నిర్వహించుకోవాలని ఆదేశించారు.మీ శాఖలలో కింద స్థాయి సిబ్బందితో సమన్వయంతో పనిచేసుకొని శాఖలో ప్రతి అంశంపై అవగాహన కలిగి ఉండాలని అధికారులను హెచ్చరించారు. దిన పత్రికలలో వచ్చే ప్రతికూల వార్తలపై ఎప్పటికప్పుడు ఆయా శాఖల హెచ్ ఓ డి లు స్పందించాలన్నారు.కోర్టు కేసులపై అధికారులు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. సకాలంలో కౌంటర్ ఫైల్స్, అపిల్ దాఖలు చేయాలన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం పై ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత నిస్తోందని, అర్జీదారుల సమస్యలను క్షుణ్ణంగా పరిశీలించి వాటికి సత్వరమే పరిష్కారం చూపాలని కలెక్టర్ జిల్లా అధికారులను ఆదేశించారు. ప్రతి శాఖలో పీఎంయు ఒక అభ్యర్థిని నియమించడం జరిగిందని అతని ద్వారా పిజిఆర్ఎస్ వినతలపై ఎప్పటికప్పుడు పర్యవేక్షణ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.రెవెన్యూ, హౌసింగ్, పెన్షన్లు, పట్టాదారు పాసుపుస్తకాలు మంజూరు, డిపిఓ, ఉపాధి పనులు, తదితర అంశాలపై వచ్చిన దరఖాస్తులను పరిశీలించి ప్రజా సమస్యలను పరిష్కరించాలని కలెక్టర్ సూచించారు. అలాగే ఉపాధి హామీ పథకం కింద దినసరి కూలీలకు పనులు కల్పించుటకు చర్యలు తీసుకోవాలని, ముఖ్యంగా ప్రజా సమస్యల పరిష్కార వేదికలో అందే ప్రతి అర్జీకి పరిష్కారం చూపాలని, ప్రజా సమస్యల పరిష్కారంలో అధికారులు ఎట్టి పరిస్థితుల్లో నిర్లక్ష్యం వహించకుండా పరిష్కార మార్గం చూపించాల్సిన బాధ్యత ఆయా శాఖల అధికారులపై ఉంటుందని కలెక్టర్ అధికారులకు సూచించారు. దరఖాస్తుదారుడుకి మీ సమస్యను పరిష్కరించడం జరిగిందని ఫోను ద్వారా మెసేజ్ అందజేయాలని తెలిపారు. మీ సమస్యను ఫలానా రూల్స్ ప్రకారం తిరస్కరించడం జరిగింది అని కూడా తెలపాలని అధికారులను ఆదేశించారు.

# ఇంటర్ షిప్ కార్యక్రమాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన స్టేట్ జిసిడిఒ ఏడి



**గార్లదిన్నె మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని ఏ.పి. మోడల్ స్కూల్ గార్లదిన్నె పదవ తరగతి %ు% ఇంటర్ చదువుతున్న విద్యార్థులకు ఇంటర్న్ షిప్ పాఠశాల నందు 2021 నుండి 9 %ు% 10వ తరగతి మరియు ఇంటర్ విద్యార్థులకు ఒకేషనల్ విద్యను కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాల ఆధ్వర్యంలో విద్యార్థులకు పాఠ్యాంశంలో భాగంగా వృత్తి విద్యను అందిస్తున్నారు. నూతన విద్యా విధానం ప్రకారం జనరల్ సబ్జెక్టుతోపాటు ఒక వృత్తి విద్యను కూడా విద్యార్థులు నేర్చుకొని సమాజంలో నిరుద్యోగాన్ని తొలగించేందుకుగాను కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాలు 2016 నుండి ఈ కొత్త వృత్తి విద్యలను పాఠ్యాంశముగా చేర్చారు. దీనిలో భాగంగా పదవ తరగతి %ు%ఇంటర్ విద్యార్థులకు దసరా సెలవులలో ఇంటర్న్ షిప్ కార్యక్రమాన్ని ప్రభుత్వ ఆధ్వర్యంలో విద్యార్థులకు శిక్షణ ఇస్తున్నారు. అనంతరం స్టేట్ జిసిడిఒ ఏడి సైయద్ రవూఫ్ ఒకేషనల్ కోఆర్డినేటర్ సి మధు మనోహర్ మరియు యోగేష్ కుమార్ రెడ్డి ఆకస్మిక తనిఖీలు చేయటం జరిగింది, ఇందులో భాగంగా

జిసిడిఒ ఏడి సైయద్ రవూఫ్ విద్యార్థులతో మాట్లాడుతూ.. దీని ద్వారా పిల్లల పాఠ్యపుస్తకాల చదువులతో పటు నిజ సమయ అనుభవాన్ని పిల్లలు తెలుసుకోవడం ద్వారా ఆ పరికరాల పనితీరు, వాటికి ఎదురయ్యే సమస్యలకు పరిష్కారాలను నేర్చుకుంటారని, ఈ కార్యక్రమం ద్వారా తమ చదువు తర్వాత చాలా సులభతరంగా ఉద్యోగాలకు సాధించగలరని విద్యార్థులు భావించారు. అంతేకాకుండా ఇలా పరిశ్రమలలో విద్యను నేర్చుకోవడం ద్వారా తాము కూడా మునుముందు పారిశ్రామికవేత్తలుగా ఎదగగలరని మరియు మరో నలుగురికి ప్రత్యక్ష ఉపాధిని మరో నలుగురికి పరోక్ష ఉపాధిని అందించగలరని విద్యార్థిని విద్యార్థులకు తెలియజేశారు. స్థానిక గ్రామీణ బ్యాంక్ మరియు టెక్స్ టైల్స్ షాప్ నందు %ు% డిజిటల్ ఫోటో ల్యాబ్ లో ను, విద్యార్థినీ విద్యార్థులు శిక్షణ పొందుతున్నారు. ఏ.పి. మోడల్ స్కూల్ ప్రిన్సపాల్ సతీష్ మాట్లాడుతూ తమ పాఠశాలలో రెండు ఒకేషనల్ విద్యలు ప్రభుత్వం వారు నియమించినందుకు పిల్లలకు ఎంతో ఉపయోగ దాయకంగా ఉంటుందని దీని ద్వారా పిల్లలు తమ కాళ్లపై తాము నిలబడేందుకు ఎంత దోహదపడుతుందని తెలియజేశారు. తమ పాఠశాలలో అప్పరెల్ అండ్ మేడ్ అప్స్ విద్యను ఎం నరసింహమూర్తి, ఐటిఈఎస్ కంప్యూటర్స్ విద్యను మాష్టర్ నిరంజన్ రెడ్డి విద్యను అందిస్తున్నారని తెలిపారు. ఇంటర్న్షిప్ అయినా మరల పిల్లలకు మరియు ఇండస్ట్రీలు విసిట్ (పరిశ్రమ సందర్శన) ఉంటుందని తెలియజేశారు. తమ విద్యార్థులకు పరిశ్రమ శిక్షణ ఇప్పిస్తున్నందుకు స్థానిక బ్యాంక్ మరియు ప్రోప్రిటర్స్ కి మరియు టెక్స్ టైల్స్ షాప్ వారికి కృతజ్ఞతలు తెలుపుతూ వృత్తి విద్యను పాఠ్యాంశంలో చేర్చినందుకు ప్రభుత్వం వారికి ప్రధానోపాధ్యాయులు ధన్యవాదాలు తెలిపారు.

# సబ్సిడీలో పప్పుశనగకు రైతులు నమోదు చేసుకోవచ్చు..

**– వ్యవసాయ శాఖ అధికారి ఉదయ్ కుమార్**

రామగిరి మేజర్ న్యూస్: నేటి నుంచి 25% సబ్సిడీలో పప్పు శనగకు రైతులు నమోదు చేసుకోవచ్చని రామగిరి మండల వ్యవసాయ శాఖ అధికారి ఉదయ్ కుమార్ పేర్కొన్నారు. సోమవారం ఆయన మాట్లాడుతూ రైతులు వీఆర్వో ధ్రువీకరణ పత్రము, ఫోన్ నెంబరు, ఆధార్ కార్డు, పాస్ బుక్ జిరాక్స్ తీసుకుని రైతు భరోసా కేంద్రాల వద్దకు వచ్చి నమోదు చేసుకోవచ్చని ఆయన పేర్కొన్నారు. అలాగే 20 కేజీల బస్తా పూర్తి ధర సబ్సిడీతో 1410 రూపాయలు ఒక్కో రైతుకు విస్తీర్ణం బట్టి ఎకరాకు 20 కేజీల చొప్పున విఆర్ఓ సిఫారసు చేసిన విస్తీర్ణాన్ని అన్ని బస్తాలు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. అలాగే రైతులు పేరూరు రైతు భరోసా కేంద్రం మరియు యం సి పల్లి రైతు భరోసా కేంద్రాలకు వెళ్లి నమోదు చేసుకోవచ్చని ఆయన తెలిపారు.



## అర్ధ నారీశ్వరుల టశివ, పార్వతిఊ రూపంలో అమ్మవారు

ముదిగుబ్బ, మేజర్ న్యూస్ :దసరా పర్వదినాలలో భాగంగా సోమవారం స్థానిక వాసవి కన్యకా పరమేశ్వరిదేవాలయంలో కన్యకా పరమేశ్వరీ అమ్మ వారు అర్ధనారీశ్వరుల, (శివ పార్వతి) దివ్యా లంకరణలో భక్తులకు దర్శన భాగ్యం కల్పిం చారు. ప్రకృతికి ప్రతి రూపమై జగజ్జనని అయిన పార్వతి, ప్రపంచాన్ని లయం చేసే పరమేశ్వరుడు సమానమే అని ప్రపం చానికి చాటడానికి అర్ధనారీశ్వరులుగా భక్తులకు దర్శనం అందించడం జరుగు తుందని, జగతిలో స్త్రీలు పురుషులు సమానమే అని దేహాలు వేరైనా శరీరం ఒకటే అనే భావనతో శివపార్వతులు అర్ధనారీశ్వరులుగా పూజలు అందుకుం టున్నారని దేవాలయ ప్రధాన అర్చకులు తెలిపారు. ఈ సంద ర్భంగా తెల్లవారు జాము నుండి ప్రత్యేక హెూమాలు అభిషే కాలు నిర్వహించారు. అమ్మవారిని వందలా దిమంది దర్శించుకున్నారు. తీర్థ ప్రసాదాలు ఆలయ అర్చకులు అందజేశారు.



## శ్రీ చౌడేశ్వరి ఆలయంలో ఘనంగా దసరా నవరాత్రుల ఉత్సవాలు



అమడుగూరు, మేజర్ న్యూస్: మండల కేంద్రంలో వెలసిన శ్రీ చౌడేశ్వరి అమ్మవారి ఆలయంలో ఐదోరోజు సోమవారం భక్తులకు దర్శనమిచ్చారు. దసరా నవరాత్రి ఉత్సవాలు ఆలయధర్మకర్త పొట్టా పురుషోత్తమ రెడ్డి ,ఆలయ కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో భక్తి శ్రద్ధలతో దసరా నవరాత్రి ఉత్సవాలు అత్యంత వైభవంగా నిర్వహించారు.భక్తులకు కొంగు బంగారమై విరాజుల్లే శ్రీ చౌడేశ్వరి అమ్మవారిని ప్రత్యేక పూలతో అలంకరించి, అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారికి పట్టు వస్త్రాలతో పాటు, దీపారాధన గావించి భక్తులకు శ్రీ చౌడేశ్వరి అమ్మవారు దర్శనమిచ్చారు. అనంతరం భక్తులకు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఎంపీడీఓగా రాబర్ట్ విల్సన్ బాధ్యతలు స్వీకరణ

ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్ : ఓడి చెరువు మండల ఎంపీడీవో గా సోమ వారం రాబర్ట్ విల్సన్ బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఇక్కడ ఎంపీడీవో గా పనిచేస్తున్న వరలక్ష్మి బదిలీ కావడంతో ఆమెస్థానంలోబాధ్యతలు స్వీకరించారు. రొ ద్దం ఎంపీడీవో గా పని చేస్తూ సాధారణ బదిలీల్లో భాగంగా ఒడిసికి వచ్చినట్లు ఆయన చెప్పారు. ఎంపీడీవో తో పాటు ఈ ఓఆర్డి కేశవరెడ్డి, సీనియర్ అసిస్టెంట్, పద్మా నాభరెడ్డి, జూనియర్ అసిస్టెంట్లు శ్రీనివాసులు బాధ్య తలు స్వీకరించారు. వీరికి స్థానిక సిబ్బంది, రాజకీయ నాయకు లు, కలిసి శుభాకాంక్షలు తెలిపారు.



## వన్యప్రాణులను సంరక్షించుకుందాం

పుట్టపర్తి మేజర్ న్యూస్: అటవీ ప్రాంతాలతో పాటు సమీప గ్రామాలలో వన్య ప్రాణాలను సంరక్షించుకుందామని ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ చంద్ర నాయక్ పేర్కొన్నారు. సోమవారం పుట్టపర్తి మండల పరిధిలోని జగరాజుపల్లి నర్సింగ్ కళాశాల నందు విద్యార్థులతో వర్ణప్రాణుల సంరక్షణపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అటవీ శాఖ అధికారి చంద్రనాయక్ మాట్లాడుతూ అటవీ ప్రాంతం నుంచి గ్రామాల సరిహద్దులలోకి వస్తున్న వన్య ప్రాణులకు ఎలాంటి హాని తలపెట్టకుండా గ్రామస్తులకు అవగాహన కల్పించాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు. గత దశాబ్ద కాలం నుంచి అటవీ ప్రాంతాలలో వన్యప్రాణుల పెరుగుదల జరుగుతోందని, వన్య ప్రాణులను వేటగాళ్లు హతమార్చకుండా వారికి అవగాహన కల్పిద్దామన్నారు. వన్యప్రాణుల సంతతి పెరిగితే వాతావరణం సమపాల్లలో ఉంటుందని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో సెక్షన్ ఆఫీసర్ చిన్నప్పయ్య, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.



## నూతన ఎంపీడీవోను కలిసి సన్మానించిన తెదేపా నాయకులు

డి. హీరేహాళ్ మేజర్ న్యూస్ : స్థానిక మండల కేంద్రంలోని సోమవారం ఎంపీడీవో కార్యాలయంలో నూతన ఎంపీడీవో గా బాధ్యతలు చేపట్టిన ఎస్. దాస నాయక్ ను సిద్దాపురం తెదేపా నాయకుడు సిద్దాపురం రాజశేఖర్, నాయకులతో కలిసి ఎంపీడీవోను పూలమాలలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో సిద్దాపురం కార్యకర్తలు పాల్గొన్నారు.



# బిక్కీ కృష్ణకు సాహిత్య సేవ యశోభూషణ బిరుదు ప్రదానం




**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** అనంతపురం జిల్లాకు చెందిన సుప్రసిద్ధ కవి విమర్శకులు సీనియర్ జర్నలిస్ట్ కళా రత్న డాక్టర్ బిక్కి కృష్ణకు హైదరాబాద్ కు చెందిన విశ్వ పత్రిక గజల్ ఫౌండేషన్ సాహిత్య సేవ యశో భూషణ బిరుదు నుంచి 50 వేల నగదు పురస్కారంతో ఘనంగా సన్మానించింది. ముఖ్య అతిథిగా పాల్గొన్న టిడిపి పోల్రెడ్డి బ్యూరో సభ్యులు, ఎన్టీఆర్ లిటరేచర్ కమిటీ చైర్మన్ జనార్ధన్ చేతుల మీదుగా బిక్కీ కృష్ణ బిరుదు ప్రధాన షీల్డ్ అందుకున్నారు. డాక్టర్ విజయలక్ష్మి పండిట్ విశ్వ పత్రిక గజల్ ఫౌండేషన్ ద్వారా ఈ బిరుదును నగదును పురస్కారాన్ని ప్రకటించారు. ఈ సభలో ఇన్కమ్ టాక్స్ విశ్రాంత చీఫ్ కమిషనర్ నరసింహప్ప, ప్రముఖ వాగ్గేయకారులు గోరేటి వెంకన్న, ఇన్కమ్ టాక్స్ కమిషనర్ జీవన్ లాల్, ప్రముఖ జర్నలిస్ట్, నవలాకారులు భగీరథ ప్రముఖ కవులు డాక్టర్ జల్ది విద్యాధర్, బీరం సుందర్ రావు తదితరులు పాల్గొన్నారు. డిక్కీ కృష్ణ అనంతపురం జిల్లా వడ్డే పాలెం గ్రామంలో బిక్కి హనుమంతప్ప బిక్కి భీమక్క దంపతులకు 11వ సంతానంగా జన్మించారు. 22 సంవత్సరాలకే చరమగీతం కావ్యంతో సంచలనం సృష్టించారు. ఈయన రాసిన వాన వెలిశాక, కాలం నడిఒడ్డున వంటి కావ్యాలు సీమ గొప్పతనాన్ని కీర్తించాయి. నవ్యాంధ్ర రచయితల సంఘం భారతీయ సాహిత్య ఫౌండేషన్ అధ్యక్షులుగా విక్కీ కృష్ణ వేలాది సాహితి కార్యక్రమాలు నిర్వహించి రెండు తెలుగు రాష్ట్రాల్లో అనితర సాధ్యమైన సాహితీ సేవ చేసినందుకు ఈ బిరుదు అందుకోవడం పట్ల పలువురు కవులు రచయితలు తమ హర్షం వ్యక్తం చేశారు.

# అమాయకులపై ఇజ్రాయిల్ చేస్తున్న దాడులను అరికట్టాలి : సిపిఎం




ముదిగుబ్బ, మేజర్ న్యూస్ : ఆధునిక నాగరిక సమాజంలో ఆటవిక విధానంలో గత ఏడాదిగా పాలస్తీనా దేశం పైన, ప్రజల పైన ఇజ్రాయిల్ చేస్తున్న అమానుష దాడులలో వేలా దిమంది అమాయకులు ప్రాణాలు కోల్పో తున్నారని, ఈ మారణ హెూమాన్ని సత్వరమే ఆపడానికి ప్రపంచ దేశాలు ప్రయత్నించాలని సిపిఎం నాయకులు కోరారు. గత సంవత్సరం పాటు జరుగుతున్న మరణ హెూమానికి నిరసనగా సోమవారం సిపిఎం నాయకులు మండల కేంద్రంలో శాంతి యాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత సంవత్సరం ఇజ్రాయులకు చెందిన వేలాదిమంది పౌరులపై పాలస్తీనా ఉగ్రవాదులు దాడి చేసి హతమార్చా లంటూ, ఉగ్రవాదులను అంతం చేయాలనే నెపంతో ఇజ్రాయిల్ ప్రభుత్వం పాలస్తీనా పైన భీకర దాడులకు పాల్పడు తోందని ఆదాడులలో వేలాదిమంది పాలస్తీ నా అమాయకులు ప్రాణాలు కోల్పోయారన్నారు. ఉగ్రవాదాన్ని సాకుగా చూపుతూ చుట్టుపక్కల దేశాలపై ఇజ్రాయిల్ దాడులు చేయడం దారుణం అన్నారు.వేలాదిమంది అమాయకుల ప్రాణాలనుబలికొంటున్న ఈ యుద్ధాన్ని ప్రపంచ దేశాలు ఐక్యంగా కృషిచేసి నిరోధించాలన్నారు. ఇజ్రాయిల్ పాలిస్తున్న అధ్యక్షులు శాంతియుతంగా చర్చలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు నరసింహులు, ఆటో పెద్దన్న, బండల వెంకటేష్, బాబు, ఆవాజ్ కమిటీ కార్యదర్శి బాబు జాన్, పోతులయ్య పాల్గొన్నారు. స్థానిక సబ్ష్టేషన్ నుంచి శాంతి ర్యాలీ నిర్వహించి స్థానిక బస్టాండ్ కూడలిలో మానవహారం గా ఏర్పడి నినాదాలు చేశారు. కార్యక్రమంలో నాయకులు కార్యకర్తలు, పాల్గొన్నారు.

# పాలస్తీనా దేశాలపై ఇజ్రాయిల్ దాడులు ఆపాలి

అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : సోషలిస్టు యూనిటీ సెంటర్ ఆఫ్ ఇండియా (కమ్యూనిస్టు)) పార్టీ ఆధ్వర్యంలో లెబనాన్ పాలస్తీనా దేశాలపై ఇజ్రాయిల్ చేస్తున్న అమానుష దాడులను ఆపాలని డిమాండ్ చేస్తూ అనంతపురం క్లాక్ టవర్ దగ్గర నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ నిరసన కార్యక్రమంలో ఎస్ యు సి ఐ (సి ) పార్టీ జిల్లా కార్యదర్శి డి. రాఘవేంద్ర మాట్లాడుతూ అక్టోబర్ 7వ తేదీ నాటికి పాలస్తీనా పై ఇజ్రాయిల్ చేస్తున్న అమానుష యుద్ధం సంవత్సరం పూర్తి అవుతుందని. ఈ సందర్భంగా ప్రపంచవ్యాప్తంగా పాలస్తీనా పై ఇజ్రాయిల్ చేస్తున్న అమానుష దాడులను ఆపాలని నిరసన కార్యక్రమాలు జరుగుతున్నాయని. అమెరికా సామ్రాజ్య వాదుల అండదండలతో గాజా పై పాశవిక దాడులను ఇజ్రాయిల్ కొనసాగిస్తున్నదని వీటిని తక్షణం ఆపాలని ఆయన కోరారు. భారతదేశ ప్రజలందరూ కూడా పాలస్తీనా స్వాతంత్ర పోరాటానికి మద్దతు ఇవ్వాలని ఇజ్రాయిల్ సామ్రాజ్యవాదాన్ని వ్యతిరేకించాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ యు సి ఐ (సి) పార్టీ నాయకులు కె. తబ్రేజ్ ఖాన్ , నాగముత్యాలు, సుబ్రమణ్యం, నరేంద్ర తదితరులు పాల్గొన్నారు.



# సౌత్ ఇండియా రాష్ట్రాల సమావేశంలో పాల్గొన్న రైతు సంఘం రాష్ట్ర నాయకులు కాటమయ్య




అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: : బెంగుళూరు లో గాంధీ భవన్ లో సోమవారం జరిగిన సౌత్ ఇండియా రాష్ట్రాల సంయుక్త కిసాన్ మోర్చా సమావేశంలో ఏపీ రైతు సంఘం రాష్ట్ర నాయకులు ఏ కాటమయ్య పాల్గొన్నారు. ఈ సమావేశంలో సౌత్ ఇండియాలోని రైతు సంఘాల అధ్యక్ష, కార్యదర్శులతో పాటు ముఖ్య నాయకులు పాల్గొన్నారు. ఈ సదస్సులో కాటమయ్య మాట్లాడుతూ రైతాంగ సమస్యలపై ప్రభుత్వాలు అనుసరిస్తున్న తీరును ఎండగడుతూ రైతుల సమస్యలపై పోరాటాలకు భవిష్యత్తు కరాచరణ రూపొందించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.

## మృతిని కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే కందికుంట



తనకల్లు, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని సింగిరివాండ్లపల్లికి చెందిన తెదేపా కార్యకర్త నాగరాజు అనారోగ్యం తో మృతి చెందిన విషయం తెలుసుకున్న కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ మృతుని కుటుంబాన్ని పరామర్శించి, చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ప్రగాఢ సానుభూతిని తెలిపారు. .ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి నాగేంద్రప్రసాద్, నాయకులు పాల్గొన్నారు.

# ఆంధ్ర రాష్ట్ర దివ్యాంగులు క్రికెట్ జట్టుకు రోషిరెడ్డి, నూరుల్ హుదా ఎంపిక




అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : డిఫరెంట్ ఏబుల్ క్రికెట్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ( బీసీసీఐ గుర్తింపు సంస్థ ) నారాయణ సేవా సంస్థాన్ ఉదయపూర్, రాజస్థాన్ వారు సంయుక్తంగా 4 వ జాతీయ దివ్యాంగుల క్రికెట్ టోర్నమెంట్ను నిర్వహిస్తున్నట్టు , ఈ టోర్నమెంట్ నందు దేశ వ్యాప్తంగా 24 రాష్ట్రాలు పాల్గొంటున్నట్లు, ఈ టోర్నమెంట్ అక్టోబర్ 15 నుండి అక్టోబర్ 25 వరకు నిర్వహిస్తున్నట్లు దక్షిణ భారతదేశ కోఆర్డినేటర్ ఎస్ మధుసూదన్ నాయక్ తెలిపారు. ఈ టోర్నమెంట్ లో పాల్గొన్నబోయే ఆంధ్ర రాష్ట్ర దివ్యాంగుల క్రికెట్ జట్టుకు అనంతపురం జిల్లా నుండి వెన్నపూస రోషి రెడ్డి మరియు నూరూల్ హుదా ఎంపికయ్యారని ఈ సందర్భంగా అనంతపురం జిల్లా దివ్యాంగుల క్రికెట్ సంఘం జిల్లా అధ్యక్షులు డాక్టర్ శంకర్ నారాయణ వారిని అభినందించారు, ఈ టోర్నమెంట్లో బాగా రాణించి జిల్లా కి మరియు రాష్ట్ర ఖ్యాతిని దేశవ్యాప్తంగా తెలియజేయాలని క్రీడాకారులను ఉద్దేశించి తెలియజేశారు.

# పేకాట స్థావరాలపై పోలీసులు ఉక్కు పాదం

## - ఐదుగురు అరెస్ట్ - 20,710 నగదు స్వాధీనం



తాడిపత్రి మేజర్ న్యూస్ : పేకాట స్థావరాలపై తాడిపత్రి రూరల్ పోలీసులు సోమవారం ఉక్కు పాదం మోపారు. తాడిపత్రి మండల పరిధిలో గోసువారి పల్లి గ్రామ పొలాలలో పేకాట నిర్వహి స్తున్న స్థావరాలపై సీఐ శివగంగాధర్ రెడ్డి తన సిబ్బందితో కలిసి దాడులు నిర్వహించినట్లు ఆయన తెలిపారు. దాడుల్లో భాగంగా ఐదుగురిని అరెస్టు చేసి, వారి వద్ద నుంచి 20,710 రూ నగదు స్వాధీనం చేసుకున్నట్లు ఆయన తెలిపారు.

# అసోసియేషన్ పేరుతో అనేక అక్రమాలు - బాధితులు

ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ : ధర్మవరం ప్లంబర్ అండ్ అసోసియేషన్ 107 మంది లీడర్లు, వైస్ ప్రెసిడెంట్ సురేంద్ర, రాజు అయిన వీరు అసోసియేషన్ను అడ్డం పెట్టుకొని అనేక అక్రమాలకు పాల్పడుతున్నారని బాధితులు వాపోయారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం ఈ అసోసియేషన్కు రెండు ఎకరాల స్థలం ఇవ్వడం జరిగిందని, ఇందులో అక్రమ లేఅవుట్లు వేసి, పేరుకు ఎలక్ట్రీషియన్ పేరు పెట్టుకొని, అనేక బినామీ పేర్లతో ప్లాట్ ఐదు లేదా పది లక్షలకు అమ్ముకుంటూ అక్రమ సంపాదనకు తెరతీయడం జరిగిందని తెలిపారు. వీరు గతంలో వైసిపి వారిని అడ్డం పెట్టుకొని అప్పటి తహశీల్దర్ తో కలిసి దొంగ పట్టాలను తయారుచేసి అక్రమంగా పునాదులు నిర్మించడం జరిగిందని తెలిపారు. అంతేకాకుండా అప్పటి ఎమ్మార్వోకి పది లక్షలు లంచం ఇచ్చి వైసిపి ను అడ్డం పెట్టుకొని అనేక ఆక్రమాలు కూడా చేయడం జరిగిందన్నారు. తదుపరి మరి కొంతమంది టీడీపీ లీడర్లు అండతో వారు కూడా డబ్బులు ప్లాట్లు ఇచ్చి టిడిపి కార్యకర్తల మీద కేసులు పెట్టడం జరిగిందన్నారు. అందువలన ఈ ఆక్రమాలకు అడ్డుకట్ట వేసి మా కార్మిక సోదరులకు న్యాయం చేయవలసినదిగా ఎన్డీఏ ప్రభుత్వాన్ని కోరుతున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ కే. తాజావుద్దీన్, ఎం. కృష్ణమూర్తి, ఎస్. బాబావాలి ఎస్ లచ్చి, బి. రామసుబ్బయ్య, టి. శ్రీరాములు, ఎస్ మసూద్, కేఎం గౌస్, కె నూరుద్దీన్, ఎస్ నూర్ మొహమ్మద్, ఎం దాదా పీర్, పి వినోద్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రజల అర్జీలకు వేగంగా పరిష్కారం చూపించాలి

**– జిల్లాలోని అసైన్ ల్యాండ్స్ ఫ్రీ హోల్డ్ పరిశీలన ప్రక్రియ త్వరితగతిన పూర్తి చేయాలి – జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్.వి**



**అనంతపురం మేజర్ న్యూస్** :ప్రజా సమస్యల పరిష్కార వేదికలో వచ్చిన అర్జీలకు పరిష్కారం వేగంగా చూపాలని జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్ అధికారులన ఆదేశించారు. అనంతపురం కలెక్టరేట్ లోని రెవెన్యూ భవనంలో సోమవారం నిర్వహించిన "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రెసెల్ సిస్టం, పిజిఆర్ఎస్) కార్యక్రమంలో పాల్గొని ప్రజల నుంచి జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ అర్జీలను స్వీకరించారు.జిల్లా కలెక్టర్ తో పాటు ప్రజల నుంచి అర్జీలను స్వీకరించే కార్యక్రమంలో వ్యవసాయ శాఖ జెడి ఉమామహేశ్వరమ్మ, సివిల్ సప్లై డిఎం(ఇంచార్జ డిఆర్ఓ) రమేష్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రజల నుంచి 422 అర్జీలను స్వీకరించడం జరిగింది.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో వస్తున్న అర్జీలను ఎలాంటి ఆలస్యం లేకుండా త్వరితగతిన పరిష్కరించాలని ఆయా శాఖల అధికారులను ఆదేశించారు. అర్జీలను నాణ్యతగా పరిష్కరించడంపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని, ప్రతిరోజు అర్జీల పరిష్కారానికి సమయం కేటాయించాలన్నారు. అర్జీలను ఎలాంటి పెండింగ్ ఉంచకుండా ఎప్పటికప్పుడు పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ సూచించారు.

జిల్లాలో అసైన్ ల్యాండ్స్ ఫ్రీ హోల్డ్ పరిశీలన ప్రక్రియ జిల్లాలో దాదాపు 34 వేల ఎకరాల భూమికి సంబంధించి ఇప్పటివరకు దాదాపు 23వేల ఎకరాల భూమికి సంబంధించి పూర్తి చేయడం జరిగిందని మిగిలిన పెండింగ్ ఉన్న వాటిని త్వరగా పూర్తి చేయాలని తెలిపారు. ఇందులో ఎక్కువ సంఖ్యలో కళ్యాణదుర్గం సబ్ డివిజన్ నందు 9,338 పెండింగ్ ఉన్నాయని, దీనిని త్వరితగతిన పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని జాయింట్ కలెక్టర్, ఆర్డిఓ, తహసీల్దార్ లకు ఆదేశించారు. ప్రజలకు అవసరమైన 100 ముఖ్యమైన సేవలకు సంబంధించిన బోర్డులను ఎంపీడీవో కార్యాలయం నందు క్లుప్తంగా అర్థమయ్యే విధంగా, కనపడే విధంగా ఏర్పాటు చేయాలని జడ్పీ సీఈవోను ఆదేశించారు. అలాగే జిల్లాలోని తహసీల్దార్ కార్యాలయాలలో 100 ముఖ్యమైన సేవలకు సంబంధించిన బోర్డులను జిల్లా అంతా ఒకే విధంగా ఉండే లా ఫ్లెక్సీలు కాకుండా బోర్డులను తయారు చేసి జిల్లా లోని తహసిల్దార్ కార్యాలయాలకు త్వరితగతిన పంపిణీ చేసే విధంగా చూడాలని పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రెసెల్ సిస్టం తహసీల్దార్ ను ఆదేశించారు.ఈ పంట నమోదు ప్రక్రియ నందు చేస్తే సమయంలో మైక్రో ఇరిగేషన్ సంబంధించి డిప్ ఇరిగేషన్ ప్రక్రియను మండల్ అగ్రికల్చర్, హార్టికల్చర్ అధికారులు గ్రామస్థాయిలోకి వెళ్లి అగ్రికల్చర్, హార్టికల్చర్ అసిస్టెంట్ల ద్వారా నమోదు చేయించాలని, దీనికి సంబంధించి ఆర్డీవోలు, ఏడి ఆర్టికల్చర్, ఏడి అగ్రికల్చర్ సమావేశమై ఏర్పాటుచేసి, మండల స్థాయిలో తహసీల్దార్, మండల్ హార్టికల్చర్, అగ్రికల్చర్ వారితో సమావేశం ఏర్పాటు చేసి త్వరితగతిన పూర్తి చేసే విధంగా చూడాలన్నారు.

ప్రతి శాఖకు సంబంధించిన జిల్లా అధికారులు వారి శాఖ పరిధిలో ఒక అధికారిని కమాండ్ కంట్రోల్ రూమ్ ఇంచార్జ గా నియమించాలని, వారికి వాట్సాప్ గ్రూప్ ఏర్పాటుచేసి ప్రభుత్వ పథకాలు, పనులు వేగవంతంగా జరిగే విధంగా చూస్తూ సమాచారాన్ని వేగంగా ప్రజలకు చేరే విధంగా చూడాలన్నారు.పిజిఆర్ఎస్ కు సంబంధించి పోలీస్ శాఖ వారు ఒక నోడల్ అధికారిని నియమించే విధంగా చూడాలని, వారు ప్రతిరోజు పర్యవేక్షించే విధంగా చూడాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. వెల్ఫేర్ అసిస్టెంట్ ప్రతి సోమ, గురువారాలలో స్కూల్ విజిట్ చేయాలని ఆదేశించారు.గ్రామ మండల స్థాయిలో ప్రభుత్వ కార్యక్రమాలు, పథకాల పంపిణీ జరిగే సమయంలో ఆర్భాటాలకు ప్రాధాన్యతను ఇవ్వకుండా ఎక్కువమంది ప్రజలతో మమేకమైనట్లుగా, పాల్గొనే విధంగా చూసి ప్రభుత్వ పథకాలు, అర్హత కలిగిన ప్రతి లబ్ధిదారునికి చేరే విధంగా చూడాలన్నారు. అనంతరం విజయవాడ వరద బాధితుల సహాయనిధి కోసం సింగనమల మండలం, శోధనపల్లె జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు, పిల్లల నుండి సేకరించిన పదివేల రూపాయల చెక్కును వివేకానంద, స్కూల్ అసిస్టెంట్ సీఎం సహాయ నిధికి జిల్లా కలెక్టర్ కి అందజేశారు.ఈ సమావేశంలో పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రెసెల్ సిస్టం తహసీల్దార్ వాణిశ్రీ, వ్యవసాయ శాఖ జెడి ఉమామహేశ్వరమ్మ, ఐసిడిఎస్ పిడి శ్రీదేవి, డిపిఓ నాగరాజు నాయుడు, ఆర్.అండ్.బి ఎస్ఈ ఓబుల్ రెడ్డి, డిఎంహెచ్ఓ డా.ఈబి.దేవి, సిపిఓ అశోక్ కుమార్, ఎల్డిఎం నర్సింగరావు, డ్వామా పిడి భాష, జిల్లా పరిశ్రమల శాఖ అధికారి రాజశేఖర్ రెడ్డి, డిటిసి వీర్రాజు, జిల్లా సైనిక సంక్షేమ అధికారి పి.తిమ్మప్ప, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ ఎహసాన్ భాష, సర్వే ఏడి రూప్ల నాయక్, కలెక్టరేట్ ఏవో అలెగ్జాండర్, డీఆర్డీఏ పిడి ఈశ్వరయ్య, హార్టికల్చర్ డిడి నరసింహారావు, ఏపీఎంఐపి పిడి రఘునాథరెడ్డి, గ్రౌండ్ వాటర్ డిడి తిప్పేస్వామి, వికలాంగుల సంక్షేమ శాఖ ఏడి రసూ ల్, మార్కెటింగ్ ఏడీ చౌదరి, డిటిడబ్ల్యుఓ రామాంజనేయులు, డిసిఓ అరుణకుమారి, వివిధ శాఖల జిల్లా అధికారులు, పాల్గొన్నారు.



## నూతన ఎంపీడీవోకు ఘన సన్మానం

డి. హీరేహాళ్ మేజర్ న్యూస్ :హీరేహాళ్ మండల నూతన ఎంపీడీవో గా దాస నాయక్ బాధ్యతలు చేపట్టిన విషయం విధితమే. ఈ నేపథ్యంలో స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో సోమవారం తెదేపా పార్టీ కన్వీనర్ , నాయకులు ఎంపీడీవో కు, సన్మానించారు. ఈ క్రమంలోనే పార్టీ కన్వీనర్ హనుమంత్ రెడ్డికి పూలమాలలతో, నాగలాపురం గోవింద్, మా కాశి వెంకటేష్, తిమ్మయ్య తదితరులు కలసి శాలువాలతో ఘన సన్మానించారు.



# మహాచండి పాహిమాం పాహిమాం...

- నెమలి పించం తో దర్శనమిచ్చిన రేణుక ఎల్లమ్మ..
- మయూర వాహనంపై ఊరేగిన శారదా మాత..
- గజలక్ష్మిగా పాతూరు వాసవి మాత
- మహా చండిదేవిగా కొల్హాపూర్ హాలక్ష్మి
- భక్తులతో కిక్కిరిసిన దేవాలయాలు..





అనంతపురం విద్య మేజర్ న్యూస్ : మహా చండి పాహిమాం పాహిమాం అంటూ భక్త జనులు అమ్మవారి శరణు కోరారు. దేవి శరన్నవరాత్రుల్లో భాగంగా ఐదవ రోజు సోమవారం అనంతపురం నగరంలోని అమ్మవారి దేవాలయాలు భక్తుల తాకిడితో కిటకిటలాడాయి. అనంతపురం మొదటి రోడ్డు శ్రీ కాశీ విశ్వేశ్వర కోదండ రామాలయంలో వెలసిన శారదా దేవి కౌమారీ రూపంలో భక్తులకు దర్శనమిచ్చారు. సాయం త్రం అమ్మవారు మయూర వాహనం పై కాశీనులై నగర వీధుల్లో ఊరేగారు. కార్యక్రమంలో ఆలయ ఈవో రమేష్ బాబు, రామ సుబ్రహ్మణ్యం, పరమేష్ , ఆలయ అర్చకులు నరసింహ తదితరులు పాల్గొన్నారు. హెచ్ ఎల్ సి కాలనీ అకుల్కోట్ మహారాజ్ ఆశ్రమం శ్రీ కొల్హాపూర్ అమ్మవారు మహా చండి దేవిగా భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. వసంతి, దేవనూరు సుందరం జగదీష్, మాధవి ప్రవీణ్ సౌజన్యంతో అలంకరణ గావించారు. మహా మంగళహారతి అనంతరం భక్తులకు ఆలయ కమిటీ సభ్యులు విజయ్ కుమార్ ఆధ్వర్యంలో తీర్థ ప్రసాదాలను వితరణ చేశారు. ఉమా నగర్ లోని శ్రీ రేణుక ఎల్లమ్మ నెమలి పించముతో అలంకరించుకొని భక్తులకు సాక్షాత్కరించారు. ప్రత్యేక పూజలలో రాగే పరుశురాం పాల్గొన్నారు. శివ బాలయోగి మహారాజ ఆశ్రమంలో అమ్మవారు లలితాదేవి అలంకరణలో దర్శన భాగ్యం కల్పించారు. ఆలయ కమిటీ సభ్యులు అరవింద్ దేవరాజ్ మల్లికార్జున తదితరులు భక్తులకు తీర్థ ప్రసాదాలను అందజేశారు. పాతూరు శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో ఉదయం ప్రత్యేక పూజలు అర్చన అభిషేకాలు నిర్వహించారు. సాయంత్రం వాసవి మాత గజలక్ష్మిగా అలంకరించుకుని భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. కార్యక్రమంలో ఆలయ అధ్యక్షులు పిన్ని నాగరత్నం, వంకదారు వెంకటకృష్ణ, రంగయ్య తదితరులు పాల్గొన్నారు. కొత్తూరు అమ్మవారి శాలలో వాసవి మాత గాయత్రీ దేవి అలంకరణలో సాక్షాత్కరించారు. హెచ్ ఎల్ సి కాలనీ చాముండేశ్వరి ఆలయంలో పార్వతి దేవిగా దర్శనమిచ్చారు.



